
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 12, జూన్ 2025 | 16 పేజీలు

# చదువుల బడి సమస్యల ఒడి



## అసంపూర్తిగా నిలిచిన పాఠశాలల అభివృద్ధి పనులు
## మౌలిక వసతులు నోచుకోని ప్రభుత్వ విద్యాలయాలు
## ఉపాధ్యాయుల కొరతతో గంపగుత్త చదువులు
## మూతపడిన పాఠశాలలు

**భువనగిరి - ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయిలో విద్యాబోధన అందించాలన్న మహోన్నత లక్ష్యంతో గత ప్రభుత్వం మన ఊరు.. మన బడి అనే పథకానికి శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికీ అధికారుల అలసత్వంతో అనేక అభివృద్ధి పనులు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో అసంపూర్తిగా నిల్చిపోయిన సంఘటనలు కోకోలలుగా ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల బట్టి విద్య నుంచి దారి మళ్లించి ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన అందించాలన్న లక్ష్యంతో మౌళిక సదుపాయాల కల్పనకు రూ.కోట్లను వెచ్చిస్తున్నా అధికారుల అలసత్వంతో మొక్కుబడిగా పనులు చేయిస్తూ పనులు చేయించే నిర్వాహకులు చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.

2 లో..



## నేటి నుంచి మోగనున్న
# బడి గంట

**ఆటపాటలకు ఇక సెలవు**

**రెండు నెలలు విద్యా ప్రవేశ్‌పరీక్షల షెడ్యూల్ ప్రకటన**

**7కు పెంచిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు**

**నెలలో మూడవ శనివారం నో బ్యాగ్ డే**

**యోగ, పఠనం అమలు**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) వేసవి సెలవులు ముగిసాయి. 50 రోజుల పాటు ఆటపాటల్లో మునిగితేలిన విద్యార్థులు ఇక ఆటపాటలకు

## సమస్యలతో స్వాగతం

ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయినట్లు కన్పిస్తుంది. వాస్తవంగా గత ముఖ్యమంత్రి 2022, మార్చి 8న మన ఊరు.. మన బడి పథకానికి శ్రీకారం చుట్టి అందులో అత్యధికంగా నల్లగొండ జిల్లాలోని 517 పాఠశాలలకు నిధుల వర్షం కుర్పించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 251 పాఠశాలలకు నిధులు మంజూరు అయ్యాయి. నేటికీ మన ఊరు.. మన బడి పనులు 55 శాతం పూర్తి కాని సంఘటనలు లేకపోలేదు. దీనికి తోడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పథకం పేరు మార్చినా గత ప్రభుత్వానికి తీసిపోని విధంగా అమ్మా.. ఆదర్శ పథకం పేరు మీద రూ.కోట్లు

2 లో..



2వ పేజీలో..

## కాంగ్రెస్ ప్రభుత్వం
# హామీలు అమలు చేయాలి

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**హుజూర్ నగర్ టౌన్, జూన్ 11, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం జరుగుతున్న సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు హాజరైన సందర్భంగా విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ చేసిన ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదన్నారు అధికారంలోకి రాగానే రెండు



8వ పేజీలో..

# అభివృద్ధికి నోచుకోని దేవరకొండ మున్సిపాలిటీ

**ఆదాయం వస్తున్నా అరకోర వసతులతో కొట్టుమిట్టు లాడుతుంది**

**అధికారులలో సరైన చిత్తశుద్ధి లేకపోవడంతో లక్ష్యం గాడి తప్పుతుంది**

**దేవరకొండ, ప్రభాతవార్త:** దేవరకొండ మున్సిపాలిటీ పరిస్థితి అధ్వానంగా తయారయింది. గ్రామ, నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా హోదా పెరిగిన సమస్యలు మాత్రం వెంటాడుతూనే ఉన్నాయి. ఆశించిన మేరకు పట్టణ పారిశుద్ధం విషయంలో వెనుకబడి పోగా దానికి తగిన పురోగతి కనిపించకపోవడంతో పట్టణ ప్రజలు అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉంది. ఏ ప్రభుత్వం వచ్చినా ఎందరు అధికారులు మారిన దేవరకొండ పట్టణ ప్రజల బతుకులు మాత్రం మారడం లేదు. జాతీయ రహదారికి విస్తరణలో భాగంగా రహదారికి ఇరువైపులా పాదాచారుల కోసం అధికారులు ఫుట్ పాత్ లు నిర్మించారు.



2వ పేజీలో..

# టిజీఎండిసి ద్వారా ఇసుక సరఫరా

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త జూన్ 11**

ఇకపై అన్ని రకాల నిర్మాణాలకు అవసరమయ్యే ఇసుకను తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టిజీ ఎం డి సి ) ద్వారానే సరఫరా చేయడం జరుగు తుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆమె తన చాంబర్లో ఇందిరమ్మ ఇండ్లు ఇరిగేషన్ ప్రాజెక్టులు మిషన్ భవిత కేంద్రాల నిర్మాణం ప్రభుత్వ పనులకు సరఫరా చేసే ఇసుక సరఫరాపై సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ . ఇరిగేషన్ ప్రాజెక్టులు, ప్రభుత్వ పనులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పనుల వారిగా సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు జాబితాలను సమర్పించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్న మొత్తం నుండి అధిక

# చదువుల బడి సమస్యల ఒడి

(మొదటి పేజీ తరువాయి..)

మంజూరు చేసింది. ఈ పథకం కింద సూర్యాపేట జిల్లాలో 536 పాఠశాలలను ఎంపిక చేస్తే కేవలం 271 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తి అయినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మరో 265 పాఠశాలల్లో మరమ్మత్తు పనులు అసంపూర్తిగానే నిల్చిపోయాయి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు అడుగులు వేస్తే అధికారుల అలసత్వంతో ఆశించిన ఫలితాలు కనపడటం లేదు. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో మన ఊరి.. మన బడి పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో కొంత మేర పకడ్బందీ పనులు చేసినట్లు కన్పించడంతో పాటు వెల్లవేయించడంతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం నింపినట్లైంది. కాగా అమ్మా.. ఆదర్శ పాఠశాలల పథకం కింద రూ.కోట్లు విడుదల అయినప్పటికీ పక్కా మరమ్మత్తులు చేయించడంలో పనుల పర్యవేయించే కొంత మంది అధికారులు మొక్కుబడి దృష్టి సారించడంతో నిధులు కరిగిపోయాయే తప్పా నిర్దేశించిన లక్ష్యం అందుకోలేకపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ పథకం కింద 558 పనులు మంజూరు అయితే అందులో 550 పనులు పూర్తి అయినట్లు అందుకు గాను సుమారుగా రూ.17.5 కోట్ల నిధులను విడుదల చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే మన ఊరు.. మన బడి కింద 251 పాఠశాలలకు నిధులు మంజూరు అయితే అందులో కేవలం 62 పాఠశాలల పనులు మాత్రమే పూర్తి అయినట్లు అధికారుల గణాంకాలులు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అదిగమించేందుకు జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతారావు, డిఇఒ సత్యనారాయణలు ప్రత్యేక దృష్టి సారించి నూతన వొరబడికి శ్రీకారం చుట్టడం ఇటీవల వెలువడిన వార్షిక ఫలితాల్లో ఉత్యుత్తమ పలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో యాదాద్రి భువనగిరి జిల్లా ఏడో స్థానంలో నిల్చింది. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన లభిస్తుందన్న భరోసాను తల్లిదండ్రులకు చేరేలా అనేక అవగాహణ కార్యక్రమాలను నిర్వహించేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. అమ్మా.. ఆదర్శ పాఠశాల కింద మరమ్మత్తులు చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల్లో వెల్లలు వేయకపోవడంతో శిధిలావస్థల భవనాలను తలపించే తరహాలు తరగతి గదులు కన్పిస్తుండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేదుకు కొంత అనాసక్తిని కన్పిస్తున్నారు. నేటి నుంచి పండగ వాతావరణంలో బడిగంటలు మ్రోగనున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3145 పాఠశాలలు ఉండగా, అందులో నల్లగొండ జిల్లాలో 1483, సూర్యాపేటలో 950, యాదాద్రి భువనగిరి జిల్లాలో 712 పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఇదిలా ఉండగా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పక్కా తరగతి గదులు నిర్మాంచాలన్న లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం మన ఊరు..

మన బడి పథకం కింద రూ.41.74 లక్షలను మంజూరు చేసింది. ఇట్టి పనులను జనవరి 6,2023న శంఖుస్థాపన చేసినా నేటికీ పనులు అసంపూర్తిగానే నిల్చిపోయాయి. ఇదే మండలంలోని మరిపడిగ యుపిఎస్ పాఠశాలలో గత రెండేళ్ల కింద కురిసిన భారీ వర్షాలకు ప్రహరిగోడ పూర్తిగా కూలిపోయి అటు వైపు దృష్టి సారించే నాధుడే కరువౌవడంతో పాఠశాలల ఆవరణలో మూగ జీవాలు సంచరిస్తున్నాయి. రూ.కోట్లు వెచ్చిస్తున్నా నేటికీ అనేక పాఠశాలలు ప్రహరిగోడలు లేని పాఠశాలలు లేకపోలేదు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూర్, మోటకొండూరు, రాజాపేట, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట తదితర మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సవతులు ఏర్పాటు చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ ఆశయాలను అదిగమించేందుకు జిల్లా కలెక్టర్ విద్యాశాఖలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్న తరుణంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు మరింత తోడై ప్రైవేటు పాఠశాలలకు విద్యార్థులు వెల్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఆహల్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసేలా చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నేడు మోగనున్న బడిగంట

(మొదటి పేజీ తరువాయి..)

సెలవు ఇచ్చి నేటి నుండి బడిబాట పట్టనున్నారు. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. నేడు పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. ఇక విద్యార్థులంతా బడికి వెళ్ళేందుకు సిద్ధమవుతున్నారు. వేసవి సెలవుల్లో బంధువుల ఇళ్లకు, పలు ప్రాంతాలకు వెళ్లిన విద్యార్థులు స్వగ్రామాలకు చేరుకున్నారు. పాఠశాలలకు వెళ్లేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారు. ఈనెల 6న బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 19 వరకు బడిబాట జరుగుతుంది. రోజుకో కార్యక్రమాన్ని బడిబాటలో గ్రామాల్లో ఉపాధ్యాయులు నిర్వహిస్తూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకుంటున్నారు. నేడు పండుగ వాతావరణం లో పాఠశాలలను పునః ప్రారంభిస్తారు. ఈ మేరకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాలల పరిసరాలను శుభ్రం చేసి మామిడి తోరణాలతో అలంకరించి పున ప్రారంభం చేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నేడు విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ అందజేయనున్నారు. ప్రతి సంవత్సరం పుస్తకాలు, యూనిఫామ్ అందిం చడంలో జాప్యం జరుగుతుండడంతో ఈసారి పాఠశాలలో పునప్రారంభం రోజున అందిం చేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకు న్నారు. మధ్యాహ్న భోజనాన్ని నేటి నుండి ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల మహిళలకు సమావేశాలు నిర్వహించి మండల స్థాయిలో విద్యాశాఖ అధికారులు సూచనలు చేశారు. సూర్యాపేట జిల్లాలో 690 ప్రాథమిక, 78 ప్రాథమికోన్నత, 182 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 128 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక, 70 ప్రాథమిక ఉన్నత, 171 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో నేడు పండుగ వాతావరణంలో బడిబాటను నిర్వహించి విద్యార్థులకు పుస్తకాలను, యూనిఫామ్ పంపిణీ చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో బాలురు 4755 మంది, బాలికలు 5423 మంది మొత్తం 10,178 మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంతంలో బాలురు 18, 599 మంది, బాలికలు 19697 మంది మొత్తం 38296 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ యూనిఫామ్ కుట్టించి సిద్ధంగా ఉంచారు. పాఠ్యపుస్తకాలు కూడా అందజేయనున్నారు. మహిళా సంఘాలతో యూనిఫామ్ కుట్టించి సిద్ధంగా ఉంచారు. ఒక జత యూనిఫామ్ కుట్టినందుకు ప్రభుత్వము 75 రూపాయలు చెల్లిస్తుంది. వేసవి సెలవులకు ముందే యూనిఫామ్ కుట్టడం ప్రారంభించి పాఠశాలల పున ప్రారంభం నాటికి పంపిణీకి సిద్ధం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో పుస్తకాలు, యూనిఫామ్ అందజేయనున్నారు. ఇది ఇలా ఉండగా 202526 విద్యా సంవత్సరానికి ప్రభుత్వము అకాడమిక్ క్యాలెండర్ ను కూడా విడుదల చేసింది. ప్రతిరోజు ప్రార్థన సమయంలో లేదా పూర్తి అయిన తర్వాత తరగతి గదిలో ఐదు నిమిషాలు విద్యార్థులు యోగా చేయాలి. అరగంట సేపు విద్యార్థులతో కథలు లేదా పత్రికలు చదివించాలి. ప్రతినెల మూడవ శనివారం నో బ్యాగ్ డే అమలు చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ విద్యా సంవత్సరం 230 రోజులు తరగతులు నిర్వహించాలని క్యాలెండర్లో పేర్కొన్నారు. పదవ తరగతి సిలబస్ జనవరి 10 నాటికి పూర్తి చేయాలి. ప్రథమ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఫిబ్రవరి 28 నాటికి సిలబస్ పూర్తి చేయాలి. పాఠశాలలకు చివరి పని దినం 2026 ఏప్రిల్ 23 గా నిర్ణయించారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం(సీసీఈ) విధానం కూడా అమల్లో ఉంటుంది. పదవ తరగతి విద్యార్థులకు ప్రాజెక్టులు గతంలో మాదిరిగానే ఉంటాయి. కాకపోతే మార్కులను పరిగణలోకి తీసుకోరు. ఈనెల 12 నుంచి ఆగస్టు 28 వరకు 60 రోజులపాటు విద్యాప్రవేశ్ అమలు చేస్తారు. పాఠశాలకు సిద్ధమయ్యేలా ప్రాథమిక అంశాలు నేర్పుతారు. రెండో తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఈనెల 12 నుంచి 30 వరకు బ్రిడ్జి కోర్సు అమలు చేస్తారు. పదవ తరగతిలో అంతర్గత మార్కులు ఉండవని ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఎఫ్ ఎ పరీక్షలను నాలుగు నుంచి రెండుకు తగ్గించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. ఎఫ్ ఏ పరీక్షలు తగ్గించకుండా యధా ప్రకారము కొనసాగించేందుకు ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. ఇది ఇలా ఉండగా పరీక్షల షెడ్యూల్ ని కూడా విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. ఎఫ్ ఏ 1 జూలై 31 నాటికి, ఎఫ్ ఏ 2 సెప్టెంబర్ 30 నాటికి, ఎస్ఏ 1 అక్టోబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించాలి. ఎఫ్ ఎ 3, డిసెంబర్ 23 నాటికి, ఎఫ్ ఏ ఫోర్ 2026 ఫిబ్రవరి 7 నాటికి పదవ తరగతికి 28వ తేదీ నాటికి పూర్తి చేయాలి. ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఎస్ ఏ 2 ఏప్రిల్ 10 నుంచి 18 వరకు నిర్వహించాలి. పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేసి పదవతరగతి వార్షిక పరీక్షలు 2026 మార్చ్ లో నిర్వహించాలి. పండగ సెలవులు కూడా ప్రకటిస్తూ క్యాలెండర్ ని విడుదల చేశారు. సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3 వరకు 13 రోజులపాటు దసరా సెలవులు ఇస్తారు. డిసెంబర్ 23 నుంచి 27 వరకు ఐదు రోజులపాటు క్రిస్మస్ సెలవులు ప్రకటించారు. జనవరి 11 నుంచి 15 వరకు ఐదు రోజులు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. 202425 రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన జాతీయస్థాయి ఎగ్జిబిషన్ పోటీలను మండల స్థాయిలో అక్టోబర్లో ప్రారంభించి నవంబర్, డిసెంబర్లో జిల్లా స్థాయి, డిసెంబర్ జనవరిలో రాష్ట్రస్థాయి పోటీలు జరపాలి. సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ను జనవరిలో నిర్వహించాలి. 202324 ఇన్స్పైర్ జాతీయ పోటీలను ఆగస్టులో నిర్వహించాలి. 202425 కు సంబంధించి జిల్లాస్థాయి ఇన్స్పైర్ పోటీలను అక్టోబర్, నవంబర్ లో నిర్వహించాలి. రాష్ట్రస్థాయి ప్రాజెక్ట పోటీలను డిసెంబర్లో జరపాలి. అదేవిధంగా విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు బోధనలో నాణ్యత సాంకేతికత పెంచేందుకు రాష్ట ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు వేసవి సెలవుల్లో నిర్వహించారు. ఏది ఏమైనాప్పటికీ నేడు నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ప్రభుత్వము ఒకవైపు ఉపాధ్యాయులు మరోవైపు దృష్టి సారించారు.

# టిజీఎండిసి ద్వారా ఇసుక సరఫరా

(మొదటి పేజీ తరువాయి..)

మొత్తంలో అవసరమయ్యే ఇసుకను ఇకపై టి జి ఎమ్ డి సి ద్వారా మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. అందువల్ల అన్ని నిర్మాణ ఏజెన్సీలు ప్రభుత్వ నియమ నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు స్థానిక వాగుల నుండి నేరుగా ఇసుకను తీసుకోవద్దని, అవసరమైన ఇసుకకై ముందే అనుమతులకు సమర్పించాలని, ఇందులో భాగంగా ఆయా మండలాల వారీగా ఇసుక లభ్యమయ్యే వనరులను మైనింగ్ శాఖ జాబితా సమర్పించాలని జిల్లా మైనింగ్ అధికారిని ఆదేశించారు. అలాగే ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణ పనుల వివరాలను సైతం జాబితా సమర్పించాల్సిందిగా జిల్లా ఇరిగేషన్ అధికారిని ఆమె ఆదేశించారు.ఆయా నిర్మాణాలకు సంబంధించి ఎంత ఇసుక అవసరమో అంతే వినియోగించాలని, పరిమితికి మించి ఇసుకను వినియోగించరాదని తెలిపారు .ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత క్రమంలో ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు .ఇందుకుగాను ఆయా ప్రాజెక్టుల కింద పనులు జరిగేచోట కొత్త ప్రతిపాదనలు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇకపై డి ఎం ఎఫ్ టి, ఎస్ డి ఎఫ్ ద్వారానిధులు మంజూరు చేయవలసి వస్తే నిధుల మంజూరు సమయంలో తప్పనిసరిగా టిజీ ఎం డి సి ద్వారా అనుమతి పొందిన ఇసుక బిల్లులను సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపాలిటీలలో సైతం ఇసుకకు టీజీఎండిసిఅనుమతులు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మైనింగ్ అధికారి శామ్యూల్ జాకబ్, గృహ నిర్మాణ సంస్థ పిడి రాజ్ కుమార్, జిల్లా ఇరిగేషన్ అధికారి నాగార్జున, వై టి పి ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుపతయ్య ,ఇరిగేషన్ ప్రాజెక్టు ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. రైతులకు రైతు భరోసా సకాలంలో అందటం లేదన్నారు. వ్యవసాయ కూలీలకు ప్రకటించిన 12 వేల రూపాయలు హామీ అమలు కాలేదు అన్నారు. అలాగే మహిళలకు రూ 2,500 రూపాయలు ఇస్తానని తెలియజే సినప్పటికీ అమలుకు నోచుకోలే దన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అభయకాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి హస్తం పేరిట రూ 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇస్తానని తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు ఆచరణకు నోచుకోలేదు అన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద న్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేదు అని రాష్ట్రం అప్పుల పాలు సాకు చూపెట్టి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వాయి దా వేయాలని ప్రభుత్వం చూస్తుం దన్నరు. ఇచ్చిన వాగ్దానాలు పూర్తి స్థాయిలో అమలు చేసే వరకు తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తా మన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న రైతులకు సకాలంలో విత్తనాలు అందడం లేదన్నారు. కల్తీ విత్తనాల వల్ల రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని కల్తీ విత్తనాలు అరికట్ట డంలో ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బి ఆర్. ఎస్ పార్టీలు కాలేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలు, ప్రతి ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప రాష్ట్రంలో కొత్తగా నూతన సాగు ప్రాజెక్టులు ఊసే లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు లకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో మోలిక వసతులు కల్పించి ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 12 గురుకుల పాఠశాలలు మూతపడ్డాయని తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థ లు విద్యను వ్యాపారం చేసుకుని పాఠశాలలు, కళాశాలలు నిర్వ హిస్తున్నాయని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ వెంటనే చేపట్టాలన్నారు. అటవీ ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలన్నారు. పాకిస్తాన్ తోచర్చలు జరపడానికి కేంద్ర ప్రభుత్వానికి సమయం ఉంటుంది గానీ మావోయిస్టులతో చర్చలు జరపడానికి సమయం ఉండదా అని ప్రశ్నించారు. మావోయిస్టులతో చర్చలు జరిపి అడవుల్లో కొనసాగు తున్న మారణకాండ ను ఆపాలని తమ పార్టీ కేంద్ర ప్రభుత్వా న్ని కోరినట్లు తెలిపారు. ఇజ్రాయిల్ గాజా పై యుద్ధం వల్ల అమాయకులు చనిపోయి ఆ ప్రాంతం స్మశాన వాటిక గా మారింద న్నారు. ఈ నెల 17న గాజా కాల్పులు నిలిపివేయాలని రాష్ట్రవ్యాప్త పిలుపు ఇచ్చామని తెలిపారు. ఈ సందర్భం గా పార్టీ శిక్షణ తరగతుల్లో ప్రజా సంఘాల నిర్మాణం, మతం, మతోన్మాద రాజకీయాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్బాస్, జిల్లా పార్టీ కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, నాయకులు నెమ్మాది వెంకటే శ్వర్లు, కొలిశెట్టి యాదగిరి రావు, కోటా రమే ష్, నాగారపు పాండు, ములకల పల్లి రాములు, వట్టిపల్లి సైదులు, కోట గోపి, పల్లె వెంకట్ రెడ్డి, దుర్గి బ్రహ్మం, పోసనబోయిన హుస్సేన్, కొదమ గండ్ల నగేష్, మాలోతు బాలు నాయక్, సిరికొండ శీను, తంగేళ్ల వెంకట చంద్ర, శీలం శీను, తదితరులు పాల్గొన్నారు

# కిడ్నాపర్లచెర నుంచి బాలుడికి విముక్తి కలిగించిన పోలీసులు

ఏడు గంటల్లో సురక్షితంగా కాపాడి తల్లితండ్రులకు అప్పగింత .
సాంకేతిక పరిజ్ఞానముతో నేరస్థులను గుర్తించి న పోలీసులు .
వివరాలు వెల్లడించిన డిఎస్పీ శివరాం రెడ్డి






**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. జూన్ ॥** నల్లగొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బాలుడు కిడ్నాప్ కేసును ఏడు గంటల్లో చేదించినట్లు నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఆయన వివరాల ప్రకారం మిర్యాలగూడెం మండలము తుంగపాడు గ్రామానికి చెందిన బైరం బాగ్యలక్ష్మి ృ అనారోగ్యకారణాలతో ఈ నెల 8 న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. ఆమె ఎనిమిది నెలల గర్భవతి కావడంతో ప్రసూతి వార్డులో చికిత్స పొందుతుంది . అయితే ఆమె మొదటి కోడుకు సోమేశ్వర కుమార్(20 నెలలు) ఆమె కు తోడుగా వచ్చిన కుంచం పార్వతమ్మ తో కలిసి ఆసుపత్రి ఆవరణ లోని చెట్టు కింద బాలుడిని అడిస్తుండగా హైదరాబాద్ లోని దమ్మాయిగూడ కు చెందిన నారాయణదాసు అరుణ , జంతిక సుక్కమ్మ అలియాస్ పాలడుగు సుగుణమ్మ లు వారితో మాటలు కలిపి కొద్దిసేపు బాలుడిని ఆడించారు. బాలున్ని ఆడిస్తున్నట్లు నటిస్తూ మీరిద్దరు బోజనము చేసిరండి మేము బాలున్ని చూసుకుంటాము అని బాగ్యలక్ష్మి ృ , పార్వతమ్మ లకు నమ్మపలికారు. వారిని నమ్మి వారిద్దరు బోజనానికి వెళ్ళగా దే అదునుగా బావించి ఆ మహిళలు బాలున్ని తీసుకుని అక్కడినుంచి వెళ్ళిపోయారు.కాసేపటి తరువాత అక్కడ కు వచ్చిన బాబు తల్లి కి బాబు తో పాటు ఉన్న ఇద్దరు మహిళలు కనిపించకపోవడంతో ఆసుపత్రి ఆవరణలో కొద్ది సేపు వెతికారు . అయినా వారికి బాలుడు ఆచూకీ లభించలేదు . దీంతో ఆమె భర్త అంజిబాబు కు సమాచారం ఇచ్చి కుటుంబ సభ్యులతో కలిసి నల్లగొండ టూటౌన్ పోలీసు స్టేషన్ లో బాబు కిడ్నాప్ కు అయినట్లు పిర్యాదు చేశారు.ఫిర్యాదు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు 4 టీములుగా ఏర్పడి ఆసుపత్రి ఆవరణలోని సిసి కెమెరాల ఆదారంగా దర్యాప్తు చేపట్టారు.సమీపంలోని దుకాణాల్లో ని సిసి కెమేరాలను పరిశీలించారు . ఆర్టీసీ బస్ స్టాండ్ లో వివరాలు సేకరించారు . సాంకేతిక పరిజ్ఞానముతో వారిని ట్రాక్ చేసుకుంటూ వెళ్ళి గుండాల మండలము పెద్ద పడిశాల గ్రామము లోని నారాయణదాసు అరుణ కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లారు .అక్కడ ఉన్న బాబు తో పాటు నారాయణదాసు అరుణ ,జంతిక సుక్కమ్మలను అదుపులోకి తీసికుని నల్లగొండ పోలీసు స్టేషన్ కు తీసుకు వచ్చారు. వారి విచారణలో నారాయణదాసు అరుణ కు ఒక కొడుకు ,ఒక కూతురు ఉన్నారని కొడుకు ఏడాది క్రితము ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని తెలిపింది. ఆమె మగపిల్లల మీద ప్రేమతో ఎక్కడినుంచైనా ఒక బాబును తీసుకువచ్చి పెంచుకుందామని ఇంటి పక్కన ఉన్న జంతిక సుక్కమ్మ సహాయంతో నల్లగొండ కు వచ్చి బాబు ని కిడ్నాప్ చేసి తీసుకుని వెళ్ళినట్లు నేరం అంగీకరించినట్లు డిఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో వేగంగా కిడ్నాప్ కు గురైన 20 నెలల బాలున్ని 7 గంటల లోపు క్షేమం గా కాపాడి తల్లి తండ్రులకు అప్పగించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.కేసు ఛేదించటంలో చొరవ చూపిన టూ టౌన్ సి ఐ ఎస్ రాఘవ రావు, నార్కెట్ పల్లి సిఐ నాగరాజు , భువనగిరి సిఐ రమేశ్ ,నల్లగొండ టూటౌన్ ఎస్ఐలు వై సైదులు,యు.సతీష్ లు , సిబ్బంది పి రాజు, సాగర్ల శంకర్, లావూరి బాలకోటి ,జానకి రామ్ ,తిరుమలేష్ లను నల్లగొండ జిల్లా జిల్లాఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందిచినట్లు డిఎస్పీ శివరాం రెడ్డి తెలిపారు .

# నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలి: మండల విద్యాధికారి

***హాలియా, ప్రభాతవార్త, జూన్ 11:***



విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి తెలిపారు. గురువారం అనుముల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు, పారిశుద్ధ్య కార్మికుల కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియాలో మధ్యాహ్న భోజ్నన, పాఠశాల పరిశుభ్రత పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనుముల మండల విద్యాధికారి కృష్ణమూర్తి మాట్లాడుతూ మన పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించాలని, ప్రభుత్వం సరఫరా చేసే సన్న బియ్యంతో వండాలనీ, వారానికి మూడు గుడ్లు, మూడు రోజులు జావా తప్పనిసరిగా అందించాలన్నారు. విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని అప్పటికప్పుడు తయారు చేసి వేడి గా వడ్డించాలని, మధ్యాహ్న భోజన కార్మికులు కూడా పరిశుభ్రమైన దుస్తులు ధరించి రావాలని వంట చేసే పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు కూడా విధిగా పాఠశాలకు ఉదయం7 గంటలకు హాజరై సాయంత్రం వరకు ఉండి పాఠశాలకు అవసరమైన మోలిక వసతులు కల్పిస్తూ పాఠశాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేలా పనిచేయాలని, ప్రధానోపాధ్యాయులు కూడా పాఠశాల సమయం కంటే ముందే వచ్చి కార్మికులతో పని చేయించుకుంటూ రుచికరమైన మధ్యాహ్న భోజనం తయారు చేయుటకు తగిన సమయం వెచ్చించి సూపర్వైజింగ్ చేయాలని శిక్షణలో తెలియజేశారు. శిక్షణ అర్థవంతంగా ఉండడానికి ఐ ఎఫ్ బి ప్యానల్ పై తగిన వీడియోలతో ప్రదర్శనలు చేసి సూచించారు. కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ , దాస వెంకన్న, ఆర్ పి లు ప్రసాద్, మణి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

***నిడమనూరు ప్రభాతవార్త జూన్ 11***



నిడమనూరు మండల కేంద్రంలోని అంగన్వాడి5వ సెంటర్ నందు బుధవారం అమ్మ బాట అంగన్వాడి బాట కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు మరియు పిల్లలు అంగన్వాడి టీచర్లు ఫ్లెక్సీలతో తీయడం జరిగింది. ప్రీ స్కూల్ పిల్లల వాళ్ల ఇంటికి వెళ్లి అంగన్వాడి స్కూల్ కి పంపించమని తల్లుల గృహ సందర్శన చేయడం జరిగింది. అంగన్వాడికి వచ్చే ప్రీ స్కూల్ పిల్లలకు 30 రకాల కథల బుక్స్ సిలబస్ 3+ మరియు4+ పిల్లలు ఇంటికి వెళ్లి తల్లులను అంగన్వాడి స్కూల్ కు పిల్లలను పంపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉదయశ్రీ, అసిస్టెంట్ సిడిపిఓ సువర్ణ, సూపర్వైజర్ సైదా బేగం, రాజేశ్వరి, సునీత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీల్లో చేర్పించాలి



**చిట్యాల రూరల్, జూన్॥, ప్రభాతవార్త :** ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని అంగన్వాడీ టీచర్లు తల్లిదండ్రులను కోరారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు బుధవారం అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అందిస్తున్న చదువుల గురించి చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. అంగన్ వాడి కేంద్రంలో 3ఏళ్లు దాటిన పిల్లలందరికి అక్షరాలు, అంకెలు, ఆటాపాటలతో కూడిన విద్యను అందిస్తామని పేర్కొన్నారు.. బడి ఈడు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చిన్నారులకు, తల్లులకు ఎగ్ బిర్యానీతో భోజనం పెట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయ లక్ష్మి ృ, లింగమ్మ, హేమలత, ఆయాలు నీలమ్మ, ఉమ, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# బైకును ఢీ కొట్టిన కారు వ్యక్తి మృతి

***నాగారం జూన్ 11 ప్రభాత వార్త***

మండల పరిధిలోని నాగారం బంగ్లా క్రాస్ రోడ్ వద్ద బైకును కారు ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బంగ్లా గ్రామానికి చెందిన దోమల వెంకన్న (47) వ్యవసాయ పనుల నిమిత్తం తన బైక్ పై నరసింహుల గూడెం పొలం వద్దకు వెళ్తుండగా క్రాస్ రోడ్ వద్ద సూర్యాపేట నుంచి వస్తున్న కారు ఏపీ 09 ఏక్యు 0099 బైకును వేగంగా ఢీకొట్టడంతో కింద పడిపోయి తల వెనకాల బలమైన గాయం తగలడంతో స్పృహ కోల్పోయాడు. చికిత్స నిమిత్తం సూర్యాపేటకు తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు. మృతుడికి కూతురు కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఐలయ్య తెలిపారు.

# ఎస్సీ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిటి డిఓ సక్రు నాయక్

***పెద్దవూర జూన్ 11 ప్రభాతవార్త***



మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల ఎస్సీ హాస్టల్ ను బుధవారం డిటిడిఓ సక్రు నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వసతిగృహంలోని వంటగది, మూత్రశాలలో పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలం వస్తున్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మెనూను అమలు చేయాలని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆధార్ కార్డు జిరాక్స్, ఆదాయకుల ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

# కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు

***నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూన్ 11***



ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుల పిలుపుమేరకు బుధవారం పైలాన్ కాలనీలోని శివాలయం పుష్కర ఘాట్ వద్ద కృష్ణమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాయతి జానకి రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమేష్ జి, మాజీ పట్టణ అధ్యక్షుడు శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ కు అంతరాయం

***హాలియా, ప్రభాతవార్త, జూన్ 11:***

132 కె.వి సబ్ స్టేషన్ నుండి వచ్చే హాలియా 33 కె.వి లైన్ మెయింటెనెన్స్ వర్క్ కారణంగా గురువారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని అనుముల మండల విద్యుత్ అధికారి ధనరాజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం హాలియా, అనుముల, అనుముల వారి గూడెం, ఈశ్వర్ నగర్, కొత్తపల్లి, నాయుడుపాలెం, ఇబ్రహీంపేట గ్రామాల్లో ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఇట్టి అంతరాయానికి గృహ, వాణిజ్య, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

# విద్యార్థుల సంఖ్య పెంపునకు కృషి చేయాలి

## అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి

*నడిగూడెం, జూన్ 11, ప్రభాతవార్త:*



పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని తెలంగాణ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ కె. శ్రీనివాస చారి, డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. బుధవారము మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు వ్యక్తిగత బాధ్యతను తీసుకోవాలని విద్యా సంవత్సరం నేటి నుండి ప్రారంభమవుతున్నందున విజయవంతంగా పూర్తి గావించాలన్నారు. ఈ విద్యా సంవత్సరం లో ప్రభుత్వ అకాడమిక్ క్యాలెండర్లతోపాటు పాఠశాల స్థాయి ప్రణాళికలతో విద్యా సంవత్సరాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలి అన్నారు. పాఠశాలకు సంబంధించి పలు విషయాలను ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి ని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. మెనూ సక్రమంగా పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల ఆవరణలో పచ్చదనము పరిశుభ్రత చక్కగా నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షి ంచాలన్నారు. మొక్కలు నాటడం జీవనశైలిలో భాగంగా చేసుకోవాలన్నారు. ప్రభుత్వము విద్యా రంగానికి సంబంధించి ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిరిపురంలో ర్యాలీ

*నడిగూడెం, జూన్ 11, ప్రభాతవార్త:*

మండలంలోని సిరిపురం గ్రామంలో బుధవారము అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాటఅంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ర్యాలీ ద్వారా చైతన్యపరిచారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. అక్షరాలు, అంకెలు, ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధించడంతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శైలజ, శ్రీలక్షి ్మ, నిర్మల,



పంచాయతీ కార్యదర్శి రాంపల్లి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా వేట శివాజీ ముదిరాజ్

*మునగాల జూన్ 11 ప్రభాతవార్త*



బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా వేట శివాజీ ముదిరాజ్ కు నియామక పత్రాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అందించారు . ఎన్నికైన వేట శివాజీ మాట్లాడుతూ యువతరాన్ని ఉద్యమంలోకి తీసుకొని ఉద్యమ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు . బీసీల ఐక్యతకు కృషి సమస్యల సాధన ఐక్యంతోనే సాధ్యమవు తుందన్నారు.నా నియామకానికి సహకరించిన బీసీ విద్యార్థి సంఘం జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్ ర్యాగ అరుణ్ కుమార్ కు బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల .రామకృష్ణ యాదవ్ కు బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యానారాయణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం వెంకటేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో బుచ్చయ్య సురేష్ గౌడ్ నవీన్ పాల్గొన్నారు

## బీటీ 3 పత్తి విత్తనాలు వెయ్యవద్దని వాటిని అమ్మినా, కొనినా నేరం

*మునగాల జూన్ 11 ప్రభాతవార్త*

నరసింహుల గూడెం, జగన్నాధపురం, మునగాల గ్రామాలలోని ప్రత్తి విత్తనాలు అమ్ముతున్న డీలర్ దుకాణాలను తనిఖీ చేశారు. కొంతమంది రైతులు ఇతర రాష్ట్రాల నుంచి ప్రభుత్వం నిషేధించబడిన బీటీ 3 పత్తి విత్తనాలను కొనుగోలు చేసి పొలంలో నాటుతున్నారని ,.ఆ విధంగా బీటీ 3 పత్తి విత్తనాలను కొనడం, గ్రామంలో ఉన్న వారికి ఇవ్వడం, విత్తనాలు నాటడం అన్నీ కూడా చట్టరీత్యా నేరంగా తెలిపారు.బిటి3 ప్రత్తి విత్తనాలు నాటిన వారికి, ఆ పొలంలో పనిచేసిన వారందరికీ కూడా క్యాన్సర్, చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం చాలా ఎక్కువగా ఉందన్నారు.కూలీ పని ఇస్తే బిటి 3 పత్తి విత్తనాలు పెట్టడానికి వెల్లద్దు, వెళ్లి అనారోగ్యం పాలు కావద్దనిసూచించారు. గ్రామంలోని ఎవరైనా వ్యక్తులు కానీ, లేదా బయటనుంచి వచ్చిన వ్యక్తులు కానీ బిటి 3 విత్తనాలను అమ్ము తున్నట్లుగా లేదా కొంటున్నట్లుగా తెలిస్తే వ్యవసాయ శాఖ సిబ్బందికి పోలీస్ శాఖ కానీ సమాచారం ఇవ్వాలని కోరారు. రైతులు కూడా లైసెన్స్ కలిగిన డీలర్ నుంచే బీటీ 2 విత్తనాలను మాత్రమే బిల్ తీసుకొని, కొనుగోలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీలర్లు, జూలకంటి. రామిరెడ్డి,శ్రీశైలం, సైదులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి బడిబాటను ప్రారంభించిన డిప్యూటీ సీఈఓ

*మునగాల జూన్ 11 ప్రభాతవార్త*



మండల పరిధిలోని నరసింహుల గూడెం లో అంగన్వాడీ బడిబాటను డిప్యూటీ సీఈవో శిరీష ప్రారంభించారు. నరసింహుల గూడెం ,రేపాల, మాధవరం గ్రామపంచాయతీల నందు అంగన్వాడి స్కూల్ నందు అమ్మ మాట అంగన్వాడి బాటలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఉన్న బడిబాట స్కూల్స్ పారిశుధ్య కార్యక్రమాలను సందర్శించారు. గ్రామాల్లో నర్సరీలను సందర్శించి వచ్చే సంవత్సరానికి కన్వర్షన్ మొక్కలని మాధవరంలో పెంచడానికి నర్సరీ ప్రారంభోత్సవం చేశారు. రేపాక్షిల నందు హెల్త్ స్టాఫ్ తో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఎంపీ ఓ నరేష్ గ్రామపంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బెస్ట్ ప్రాక్టీస్ పాఠశాలలకు అవార్డు




*నడిగూడెం, జూన్ 11, ప్రభాతవార్త:*

మండలంలో బెస్ట్ ప్రాక్టీస్ స్కూల్స్ లో భాగంగా రెండు పాఠశాలను ఎంపిక చేశారు .జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ నడిగూడెం , ఎంపీపీ ఎస్ సిరిపురం పాఠశాలలుఎంపికయ్యాయి .ఈ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు అవార్డు ప్రదానం చేశారు. 10వ తరగతిలో మండలంలో టాపర్ గా నిలిచిన స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ నజ్మీన్ తండ్రి రఫీ లకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ చేతుల మీదుగా బుధవారం అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ జనార్ధన్ శ్రవణ్ కుమార్ ఎంఇఒ ఉపేందర్ రావు ప్రధానోపాధ్యాయులు అరుణ ప్రవీణ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఓంకారూ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కోదాడ, జూన్ 11, ప్రభాతవార్త:*

బాలాజీ నగర్ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి బాలాజీ నగర్ ఫీడర్ మరమ్మతులు , పోల్ కు అల్లుకుపోయిన చెట్లను తొలగించుట, ఉత్తం పద్మావతి నగర్ ఫీడర్ మరమ్మత్తులు, అల్లుకుపోయిన చెట్లను గురువారం తొలగిస్తున్నట్లు పట్టణ ఏఈ నరసింహ నాయక్ బుధవారం తెలిపారు, బాలాజీ నగర్ లో ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు, ఉత్తం పద్మావతి నగర్ లలో ఉదయం 10 గంటల నుండి 11:00 వరకు విద్యుత్ అంతరాయం ఉండనున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.




## ఉచితంగా బియ్యం అందజేత

*నడిగూడెం, జూన్ 11, ప్రభాతవార్త:*



నడిగూడెంకు చెందిన పల్లపు శ్రీను కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడు తున్నాడు. కాంగ్రెస్ నాయకుడు, జయ సీతా రామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వల్లెపు శ్రీనివాస్ బుధవారం 25 కేజీల బియ్యాన్ని, నెలకు సరిపడా నిత్యవసర సరుకులను శ్రీను కు అందజేశారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తన తల్లిదండ్రుల పేరుతో స్థాపించిన జయ సీతా రామ ఫౌండేషన్ ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపు తిరుమలేష్, తిరుమలేష్, రాము, మురళి, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేయాలి

*నడిగూడెం, జూన్ 11, ప్రభాతవార్త:*



వచ్చే వానాకాలం సీజన్ నుండి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థా పకులు డాక్టర్ మొలుగూరి గోపయ్య (గోపి ) కోరారు. బుధవారం వెంకట్రాంపురంలో సిరి ఫౌండేషన్ నిర్వహించిన ఎరువాక పౌర్ణమి కార్యక్రమంలో గోవులకు,నాగలికి పూజ చేసిన అనంతరం మాట్లాడుతూ రోజు రోజుకు మన జీవన విధానాన్ని మార్చుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాగులో అనేక మార్పులు వచ్చాయని ధీంతో జబ్బులతో భాద పడుతున్నామానామన్నారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయం తో నేల పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. అనంతరం గో పూజ, రైతు ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. ఈ కార్యక్రమలో కార్యదర్శి అన్వర్, పి ఎన్ పి. ప్రతినిధులు దున్న నాగరాజు, పేరెల్లి ఉపేందర్, రైతులు బాదె సోమయ్య, చిత్తలూరి శ్రీనివాసరావు, లక్షమయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి,లింగయ్య, ప్రమీల, పద్మ, మణెమ్మ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అడ్మిషన్ల ప్రచారం

*నడిగూడెం, జూన్ 11, ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటివరకు 71 అడ్మిషన్లతో జిల్లాలో ముందు వరుసలో ఉన్నట్లు తెలిపారు. త్వరలో ప్రచార జాత నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులు, విద్యార్థులను కలిసి కళాశాలలో చేరాలని కోరుతున్నారు. ఈ సంవత్సరం మార్చిలో ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల వివరాలను ఫ్లెక్సీలలో ముద్రించి గ్రామాల్లో రద్దీ ప్రదేశాలలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కళాశాలలో అమలు చేస్తున్న రెగ్యులర్, వృత్తి విద్యా కోర్సుల వివరాలను విద్యార్థులకు తెలియజేస్తున్నారు. మరిన్ని అడ్మిషన్లు చేయించేందుకు లెక్చరర్లు ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు.

## నేడు పాఠశాలలు పున ప్రారంభం

*నడిగూడెం, జూన్ 11, ప్రభాతవార్త:*

వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు గురువారం పున ప్రారంభం కానున్నాయి. బడిబాట ఈనెల 6న ప్రారంభమైంది. 19వ తేదీ వరకు నిర్వహిస్తారు. పాఠశాలలను పండుగ వాతావరణం లో ప్రారంభించాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. పాఠశాలల ఆవరణలో మామిడి తోరణాలను కట్టి తరగతి గదులను శుభ్రం చేసి, పరిసరాలను శుభ్రం చేసి పండుగ వాతావరణం లో ప్రారంభోత్సవం చేసేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ విద్యార్థులకు అందజేయనున్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు కూడా తెరుచుకోనున్నాయి. వేసవి సెలవుల్లో ఆటపాటలతో ఆనందంగా గడిపిన విద్యార్థులు ఇక బడిబాట పట్టనున్నారు. ప్రభుత్వము విద్యా సంవత్సరం క్యాలెండర్ విడుదల చేసింది. పాఠ్యపుస్తకాలు , నోటు పుస్తకాలు ఆయా పాఠశాలలకు చేరాయి. విద్యార్థులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

# నిఖాసైన పార్టీ కార్యకర్తకే పదవులు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ ధనవంతి

*వలిగొండ జూన్ 11 ప్రభాతవార్త :*

నిఖాసైన పార్టీ కార్యకర్తకే, పార్టీ కోసం కష్టపడిన వారికే పార్టీ పదవులు ఇవ్వడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కోఆర్డినేటర్ ధనవంతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పదవి కోసం దరఖాస్తుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నర పరిపాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అందించిందని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పథకం, ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆడెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, తుమ్మల యుగంధర్ రెడ్డి, బత్తిని సహదేవ్, పబ్బు ఉపేందర్ బోస్, చెరుకు శివయ్య, బెలిదే నాగేశ్వర్, ఉలిపే మల్లేశం, ఐటిపాముల రవీంద్ర, కొండూరు భాస్కర్, జక్క జంగారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, వంగాల అశోక్, కొండూరు సాయి, బద్దం సంజీవరెడ్డి, పల్సం సతీష్, గంగాపురం దైవదినం, ఉద్దగిరి భాస్కర్, రేఖల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమడుగులో భూభారతి రెవెన్యూ సదస్సు

*బీబీనగర్, జూన్ 11 ప్రభాతవార్త*

:భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ చట్టం అమలులో బాగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు బుధవారం మండలంలోని కొండమడుగులో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రెవెన్యూ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. గ్రామస్తులు గ్రామంలోని 756 సర్వేనెంబర్ లో గల భూమి ఎండోమెంట్ రికార్డులో తప్పుగా నమోదు చేశారని, అది పట్టా భూమిగా గుర్తించాలని వినతిపత్రం అందజేశారు. కొండమడుగు రెవెన్యూ పరిధిలోని 619 నుండి 629 సర్వేనెంబర్ వరకు కొత్తచెరువు ఎఫ్ టి ఎల్ గా చేర్చారని, దానిని ఎఫ్ టి ఎల్ నుండి విముక్తి కల్పించాలని వినతి పత్రాలను అందజేశారు. కొండమడుగు పరిధిలోని చిత్రకాని గూడెం లో గల చిలుకమ్మ బోడు ప్రభుత్వ స్థలాన్ని సర్వే నిర్వహించి గ్రామపంచాయతీకి అప్పగించాలని చెరుకు భాస్కర్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 500 లో గల కబ్రస్తాన్ భూమిని కబ్జాకు గురి కాకుండా ప్రభుత్వం సర్వే నిర్వహించి, ఆధీనంలోకి తీసుకోవాలని గాండ్ల రవి వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి రైతులతో ముఖాముఖి



మాట్లాడుతూ రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలను పరిష్కరించి రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారత చట్టం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు వెంకట్ రెడ్డి, ప్రియాంక లతోపాటు మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజాల ఆంజనేయులు గౌడ్ తదితరులు ఉన్నారు.

# మానవ హక్కుల కమీషన్‌కు బేరే రాములు ఫిర్యాదు

### అక్రమంగా కేసులు,రాజకీయ అండతో అన్యాయం చేస్తున్నారని ఆవేధన

*మర్రిగూడ,11జూన్,ప్రభాతవార్త:*

తనపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్న నాంపల్లి సిఐ రాజు,ఎస్ఐ కృష్ణారెడ్డి,హెడ్ కానిస్టేబుల్ శంకర్‌రెడ్డిలపై,అదేవిదంగా తప్పుడు రిపోర్టు ఇచ్చిన ఎంపిడివో రవిపై శివన్నగూడెం గ్రామానికి చెందిన బేరే రాములు తెలంగాణ రాష్ట్ర మానవహక్కుల కమీషన్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం,శివన్నగూడెం గ్రామానికి చెందిన బేరె రాములు 2013 సంవత్సరంలో తన కష్టార్జిత డబ్బులతో ప్రవీణ్ అనే వ్యక్తి దగ్గర ఇల్లు కొనుగోలు చేశారు.అనంతరం అదే ఇంటిలో రాములు కుటుంబం నివాసం ఉంటున్నారు.రాములుకు అదే ఇల్లుకాకుండా పక్కనే మరో సొంతఇల్లు ఉంది.రాములుకు మతిస్థిమితం సరిగ్గా లేని భార్య,అవివాహితులైన ముగ్గురు కుమారులు ఉన్నారు.వీరంతా రాములు సంపాదనపైనే ఆధారపడి బ్రతుకుతున్నారు.భవిష్యత్తును ఆలోచించి 2013లో రూ.10,2000లతో కొద్ది స్థలంతో కూడిన చిన్న ఇల్లు పెద్దల సమక్షంలో కొనుగోలు చేశారు.అప్పటినుండి అదే ఇంటిలో నివాసముంటున్న బేరే రాములు భార్య అనరోగ్యం కారణంగా కొద్దిరోజులు ఆసుపత్రుల చుట్టు తిరుగుతుండా,ఈ సమయంలో ప్రవీణ్ అతని తల్లి,చెల్లెల్లు నెల క్రితం ఇంటిలో ప్రవేశిం చాం ు.విషయం తెలుసుకున్న రాములు ఇదేంటని ప్రశ్ని ంచగ ా,ఇష్టం వచ్చినట్లు ప్రవ ర్తించారు.ఈ



సమస్యపై స్థానిక మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో రాములు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసకోలేదు.దీంతో పెద్దల సమక్షంలో వారిని పిలిపించి మాట్లాడగా,వారు వినలేదు.రాములుకు సంబందించిన వస్తువులను బయటవేశారు. నాంపల్లి సిఐ రాజు బంధువైన ప్రవీణ్ ఫిర్యాదులు ఇప్పించి,తనను భయాంధోళనకు గురి చేశారని రాములు అన్నారు.దీంతో రాములు మానవహక్కుల కమీషన్‌ను సంప్రదించి తనను ఇబ్బంది పెడుతున్నవారి సదరు వ్యక్తులకు చర్యలు తీసుకోవాలని రాములు ఫిర్యాదులో పేర్కొన్నారు.




# భూ భారతి రెవెన్యూ సదస్సుల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

*నాగారం జూన్ 11 ప్రభాతవార్త*

భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ హరి కిషోర్ శర్మ అన్నారు. బుధవారం నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో భూభారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు ఉన్న రైతులు నుండి దరఖాస్తులను స్వీకరించారు. గ్రామంలో మొత్తం 109 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ఓ చింత మల్ల రమేష్ పంచాయతీ కార్యదర్శి కొమ్ము అరుణ్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం

*నాంపల్లి,11జూన్,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో మృతిచెందిన కర్నాటి సత్తయ్య కుటుంబానికి రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు కుంభం కృష్ణారెడ్డి అందించిన ఆర్థిక సహాయాన్ని బుధవారం స్థానిక నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ వస్త్రవ్యాపారి కర్నాటి నాగరాజు,కాంగ్రెస్ పట్టణశాఖ అధ్యక్షులు పానుగంటి వెంకటయ్యగౌడ్,మాజీ వార్డు మెంబర్ కర్నాటి మహాత్మా,సింగిల్‌విండో మాజీ చైర్మన్ నాంపల్లి హనుమంతు,టియుడబ్ల్యూజె మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కామిశెటిట్టి యాదయ్య,కాంగ్రెస్ నాయకులు రాములు,గాదెపాక రమేష్,కామనబోయిన యాదయ్య,పూల శంకర్,పూల దయాకర్,బచ్చనబోయిన భిక్షం,తదితరులు పాల్గొన్నారు.

# సుధాకర్ పివిసి కంపెనీలో అగ్ని ప్రమాదం

*సూర్యాపేట టౌన్ ,జూన్ 11 ,ప్రభాతవార్త :*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధాకర్ పివిసి కంపెనీలో మంగళవారం భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అగ్నిప్రమాదం ఘటన పై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు . అగ్నిప్రమాదానికి ప్రధాన కారణం యుపిఎస్ రూం లోని బ్యాటరీ లలో షార్ట్ సర్క్యూట్ అని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సూర్యాపేట అగ్నిమాపక అదికారి జానయ్య తెలిపారు. అగ్నిప్రమాదం ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని పేర్కొన్నారు .ప్లాస్టిక్ తో పైపులు తయారుచేసే కర్మాగారానికి ఫైర్ సేఫ్టీ అనుమతులు లేవని జరిగిన ప్రమాదంపై దర్యాప్తు చేసి నోటీసులు ఇవ్వనున్నట్లు ఫైర్ ఆఫీసర్ జానయ్య తెలిపారు.




# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### చదువు ప్రాధాన్యతను గుర్తించాలిఅధనపు ఎస్పి రవీందర్ రెడ్డి.

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహా అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. భరోసా అంటే ప్రజలకు దైర్యం ఇచ్చే కార్యక్రమం అని అర్థం. ప్రజలకు చట్టాల గురించి వివరించడం శాంతి యుత సమాజం కోసం పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నము. బుధవారం సుందరయ్య నగర్ కాలనీలో ఎస్పి నరసింహా ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించాము అన్నారు. మా పోలీసు కళాకారులు సమస్యల గురించి పాటల ద్వారా మనసుకు అర్థమయ్యేలా ప్రేరణ కల్పించారు, వీటిని గ్రహించాలి అన్నారు. సమాజానికి రోగం వస్తె బాగు చేయాల్సిన బాధ్యత పోలీసులపై ఉన్నది అన్నారు. నేరాలు జరగకుండా చేయడం మా బాధ్యత ప్రతి రోజూ రాత్రి పగలు బీట్స్ నిర్వహించడం, తనిఖీ చేయడం, పెట్రోలింగ్ చేస్తున్నాము. నేరాలు జరగకుండా ముందస్తుగా పోలీసులు అనేక చర్యలు చేపటుతున్నము, పోలీసు విధుల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద చనిపోతే కుటుంభం అంత రోడ్డున పడుతుంది అన్నారు. సమాజం బాగుండాలి, పోలీసు వారు చెప్పే సూచనలు పాటించాలి అన్నారు. పోలీసు మంచి వారికి స్నేహపూర్వక పోలీసు, తప్పు చేస్తే చట్టాన్ని అమలు చేస్తాము అన్నారు. చట్టాల గురించి ప్రజలకు అవగాహన ఉండాలి, జీవితంలో తప్పటడుగు వేస్తే మళ్ళీ సరిదిద్దుకోవటం చాలా కష్టం అవుతుంది. చదువు విలువను గుర్తించాలి అన్నారు. ఏదైనా సంఘటన జరిగితే 100 కు ఫోన్ చేసి పోలీస్ సేవలు పొందాలి అన్నారు. పోలీస్ స్టేషన్ కు, పోలీసు అధికారులను ఆశ్రయించి చటాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. అత్యాశకు పోయి సైబర్ మోసగాళ్ళకు చిక్కితే ఆర్థికంగా లూటీ చేస్తారు, అవగాహన లేకుండా చట్టాన్ని ఉల్లంఘించి ఇతరుల పై, ఇతరుల ఆస్తులపై దాడులు చేయవద్దు అని తెలిపారు.నేరాల్లో చిక్కుకోవడం వల్ల యువత భవిష్యత్తులో ఉద్యోగాలు పొందే విషయంలో సమస్యలు వస్తాయి. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు రోడ్డు భద్రత చర్యలు తీసుకోవాలి, అజాగ్రత్తగా మద్యం మత్తులో, అధిక వేగం తో, నిరక్ష్యంగా వాహనాలు తొలడం వల్ల రోడ్డు ప్రమాదాల జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. మత్తు పదార్థాలకు బానిసలై యువత మంచి భవిష్యత్తును కోల్పోతుంది అన్నారు. జాగ్రత్తగా ఉండాలి చట్టానికి లోబడి ఉండాలి, సమస్యలు వస్తె సామరస్యంగా పరిష్కరించుకోవాలి, పోలీసులను, అధికారులను ఆశ్రయించాలి అన్నారు. ఈ కార్యక్రమం లోఎస్సై సైదులు, స్థానిక పెద్దలు, ప్రజలు, పోలీసు ఏ ఎస్ ఐ నరేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు, వార్డు పోలీస్ ఆఫీసర్ అభిషేక్, సిబ్బంది శివరాం, శ్రీనివాస్, సంజయ్, కళా బృందం ఎల్లయ్య, గోపయ్య, ఈశ్వర చారి, కృష్ణ, నాగార్జున, గురులింగం ఉన్నారు.

# ఇటుక బట్టీలు ....నిబంధనలకు నీళ్లు

-.మండలంలో మాఫియాను తలపిస్తున్న ఇటుక దందా- బొందల గడ్డలుగా మారుతున్న వ్యవసాయ భూములు

-అక్రమంగా నల్లమట్టి నిల్వలు-ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకోని అధికార యంత్రాంగం





**చింతపల్లి,11జూన్,ప్రభాతవార్త:**

మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొందరు అక్రమార్కులు సాగుభూముల్లో యదేచ్ఛగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తూ కొల్లగొడుతున్నారు.అన్నదాతల అమాయకత్వం,ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని విలువైన సాగుభూములను ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు.చింతపల్లి మండలంలో ఇటుకబట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వీటి ఏర్పాటులో ఏమాత్రం నిబంధనలు పాటించడంలేదు.ప్రధాన రహదారులకు ఆనుకొని ఏర్పాటు చేస్తున్నప్పటికీ అధికారులకు మాత్రం కనిపించవు.ఇటుక బట్టీ ఏర్పాటు కనీసం 2నుంచి 5ఎకరాలవరకు భూమి అవసరం.ఆయా పంచాయతీలు, రెవెన్యూ ,మైనింగ్ శాఖల అనుమతులు తప్పనిసరి.దీంతోపాటు కాలుష్య నియంత్రణ అధికారినుంచి అనుమతి పత్రం పొందాలి.ఎంతమంతి కూలీలతో పనులు చేయిస్తున్నారు, వారికి ఇచ్చే కూలీ వివరాలు సమర్పించి కార్మికశాఖ విభాగంనుంచి ఆమోదం పొందాలి. వ్యవసాయ భూముల్లో బట్టీ పెడితే ముందుగా నాలా పన్ను చెల్లించి దాన్ని వ్యవసాయేతర భూమిగా మార్పు చేసుకోవాలి.ఇటుక బట్టీ తయారీకి మట్టి ఎక్కడినుండి తెచ్చేది ముందుగా వెల్లడించాలి.కానీ వ్యాపారులు ఇలాంటివేవీ పట్టించుకోవడంలేదు. వాల్టాను ఉల్లంఘించి నూతన బట్టీల నిర్మాణాలకు నల్లమట్టి నిల్వలను చేస్తున్నారు.

**అక్రమ నల్లమట్టి నిల్వలను ఆపేవారు లేరా...**

మండల కేంద్రంలోని బాలాజీ కాటన్ మిల్లు సమీపంలో,అదేవిదంగా తీదేడు గ్రామపంచాయతీ పరిధి రాజ్యానాయక్‌తండా నాగార్జున సాగర్, హైద్రాబాద్ హైవే కూతవేటు దూరంలో నూతనంగా నిర్మించబోతున్న ఇటుకల బట్టీలకు అక్రమ నల్లమట్టి నిల్వలను అడ్డుకునే అధికారులే లేరని మండల ప్రజలు విస్తుపోతున్నారు.ఈ మట్టి తరలించే క్రమంలో వచ్చిపోయే వాహనాలకు ఇబ్బందికరమేకాకుండా ప్రయాణించే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.ఈ తంతు అంతా పట్టీపట్టనట్లుగా,మాకు సంబంధం లేదు అన్నవిదంగా అధికార యంత్రాంగం వ్యవహరిస్తూ కళ్లకుకట్టినట్లుగా కనబడుతోంది.ముఖ్యంగా పదుల సంఖ్యలో టిప్పర్ల సహాయంతో రాత్రికి రాత్రే ఎటువంటి అనుమతులు లేని బట్టీలకు మట్టిని తరలించి,మట్టి నిల్వ చేస్తున్నట్లు సమాచారం.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఇటుకలబట్టీలపై చర్యలు తీసుకోవాలని, అక్రమంగా మట్టి నిల్వలు చేసినవారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.




## మోడల్‌స్కూల్ కాంట్రాక్ట్ ఉద్యోగికి చేయూతనందించండి



**మర్రిగూడ,11జూన్, ప్రభాతవార్త:**

మర్రిగూడ మోడల్ స్కూల్లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న వట్టిపల్లి గ్రామానికి చెందిన తుప్పరి ఏడుకొండలుకు ఆర్థిక సాయం అందజేసి చేయూతనందించాలని ప్రాణాపాయంనుండి కాపాడాలని గ్రామస్తులు,సమీప బంధువులు కోరుతున్నారు. కడుపులో పెద్ద ప్రేగుకు రంధ్రంపడటంతో, హైద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేశారు.కాగా నెల రోజులకు మరో సర్జరీ అవసరమని డాక్టర్లు అన్నారు.ఇప్పటికే 5 లక్షలవరకు ఖర్చు అయ్యింది.చేయూత కోసం కుటుంబసభ్యులు ఎదురు చూస్తున్నారు.

## ఘనంగా చరణ్ పుట్టినరోజు వేడుకలు



**చండూరు,11జూన్,ప్రభాతవార్త:**

కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ చరణ్ పుట్టినరోజు వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఇడికుడ గ్రామ నాయకులు పంతంగి గిరిగౌడ్,సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మోగుదాల దశరథగౌడ్,సత్తార్,నల్ల కిరణ్,ఇరిగి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మమాట-అంగన్వాడీ బాట



**మర్రిగూడ,11జూన్,ప్రభాతవార్త:**

అమ్మమాట–అంగన్వాడీ బాట బుధవారం నిర్వహించారు. 3సంవత్సరాలు నిండిన చిన్నారులను అంగన్వాడీకి పంపించాలని గ్రామంలో 3 సంవత్సరాలు నిండిన చిన్నారులు ఉన్న ఇంటికి ర్యాలీగావెళ్లి తల్లిదండ్రులను కోరారు.ఎగ్ బిర్యానీ చేసి చిన్నారులకు,తల్లులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో సిడిపివో సక్కుబాయి,ఎంఈవో శ్రీనివాస్,డిటి చంద్రశేఖర్, ఏపిఎం వెంకట్రామ్,సెక్రటరీ యూసుఫ్,సూపర్వైజర్లు యశోద,శ్రీలత,ఏడబ్ల్యుటిఎస్ రమాదేవి,విమలాదేవి,లక్ష్మి, పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన

**చండూరు,11జూన్,ప్రభాతవార్త:**

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని బుధవారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్‌కె ఖలీల్,మండల కాంగ్రెస్ నాయకులు తిప్పర్తి పాండు చండూరు ప్రధాన సెంటర్‌లో గల వాటర్‌ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వాటర్ ట్యాంక్‌పై నిరసన తెలుపుతున్నవారిని కిందికి దింపారు.

## ముగిసిన భూ భారతి రెవెన్యూ సదస్సులు



**మర్రిగూడ,11జూన్,ప్రభాతవార్త:**

భూ భారతి రెవెన్యూ సదస్సులు బుధవారంనాటికి ముగిసాయి.మండల స్థాయిలో మొత్తం ధరఖాస్తులు 1158 వచ్చినట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు.వీటిలో విస్తీర్ణం మిస్సింగ్ 293,పెండింగ్ మ్యూటేషన్ 12,డిఎస్ పెండింగ్ 20,విస్తీర్ణ సవరణ 73,భూ స్వభావం 36,పేరు సవరణపై 8,నిషేధిత జాబితానుండి తొలగింపు 13,ప్రభుత్వ భూములవి 332,వారసత్వానికి సంబంధించి 66,భూ సేకరణ 12,ఇతర సాదాబైనామ ధరఖాస్తులు 293 వచ్చినట్లు ఆయన వెల్లడించారు.

## పడమటితాళ్ల గ్రామంలో బడిబాట



**చండూరు రూరల్,11జూన్,ప్రభాతవార్త:**

చండూరు మండలంలోగల పడమటితాళ్ల గ్రామంలో నిర్వహించారు.మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయడు గురజాల ధనయ్య మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పడమటితాళ్ల,కోటయ్య గూడెం గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని,తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు పి.బాలకృష్ణ,గ్రామ పెద్దలు,ప్రజలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తతో సహకరించాలి



**మర్రిగూడ,11జూన్,ప్రభాతవార్త:**

సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తత కలిగి పోలీసులకు సహకారం అందించాలని దేవరకొండ ఏఎస్‌పి మౌనిక అన్నారు.బుధవారం మర్రిగూడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ



నిర్వహించి ఆయా సంబంధిత ఫిర్యాదుదారులతో,బాధితులతో మాట్లాడారు.అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సివిల్ సంబంధిత కేసులను నేరుగా పోలీస్ స్టేషన్‌కు రాకుండా రెవెన్యూపరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరూ తహసీల్దార్,ఆర్డీవో,కలెక్టర్ సంబంధిత అధికారులను ముందుగా సంప్రదించాలని కోరారు.కోర్టు ఆదేశాలమేరకు పోలీసులు ఫిర్యాదుదారుల,బాధితుల కోరిక మేరకు న్యాయం చేకూర్చేందుకు పోలీసులను ఆశ్రయించాలని ఆమె తెలిపారు.

అదేవిదంగా గ్రామీణ ప్రాంతాల్లో తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలు జరుగకుండా ఉండేందుకు ముందుగా గ్రామీణ పోలీసులకు ముందస్తు సమాచారాన్ని అందజేయాలని తెలిపారు.అంతేకాకుండా 1930నెంబర్‌కు ఫోన్ చేసినట్లయితే తక్షణం స్పందించి సైబర్ నేరగాళ్లగానీ,దొంగతనాలు గానీ అరికట్టేందుకు పోలీసులు అప్రమత్తతో కలిగి ఉంటారని,ఇందుకోసం ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి సిఐ డి.రాజు,మర్రిగూడ ఎస్‌ఐ ఎం.కృష్టారెడ్డి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ చదువుతో మహత్తర అవకాశాలు"

## డా.బెల్లి యాదయ్య ప్రధానాచార్యులు

**నకిరేకల్. ప్రభాతవార్త .జూన్ ll** బుధవారం రోజు కళాశాల అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా నకిరేకల్ పట్టణం తిప్పర్తి రోడ్డులో అధ్యాపకులు చేపట్టిన షాప్ టు షాప్ ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడిన డాక్టర్ బెల్లి యాద ఇంటర్మీడియెట్ పాసైన ప్రతి ఒక్కరూ తమకు ఇష్టమైన డిగ్రీ కోర్సులో చేరేందుకు ఖ దోస్త్ఖ ద్వారా తెలంగాణ ఉన్నత విద్యామండలి అవకాశం కల్పిస్తుందని, బిఏ,బికాం,బియస్సీల్లో ఆసక్తిగల కోర్సులో చేరి ఉత్తీర్ణులైతే మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయని, డిగ్రీ చదుకోవడం వల్ల సమాజం పట్ల జీవితం పట్ల ఉన్నతమైన అవగాహన ఏర్పడుతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. నకిరేకల్ ప్రాంత పేద మధ్యతరగతి విద్యార్థుల అభ్యున్నతిని కాంక్షించి 202526 సంవత్సరానికి ప్రత్యేక విద్యా ప్రణాళికను రూపొందించామని, నాణ్యమైన బోధన కొనసాగిస్తూ విద్యార్థుల్లో పరిశోధనాసక్తిని పెంపొందించేందుక క్షేత్ర పర్యటనలు, సెమినార్లు నిర్వహిస్తున్నామని, టిఎస్ కె సి నైపుణ్యాభివృద్ధి, ప్ కేంద్రం ద్వారా మెరుగైన ఉద్యోగ ఉపాధి శిక్షణ అందిస్తామని, ప్రతి కోర్సును ప్రోత్సహించేందుకు దాతల సహకారంతో బిఏ, బికాం, బిఎస్సీలకు ఒక్కోదానికి లక్షాఇరవై ఐదువేల శాశ్వత డిపాజిట్ తో ఖిమూడు గోల్డ్ మెడల్స్ ఖి ప్రతి ఏటా అక్టోబర్ 15 న కోర్సు టాపర్లకు అంద జేస్తామని ప్రధానాచార్యులు అన్నారు.కళాశాలలో చేరిన విద్యార్థినీ విద్యార్థులందరికీ సాంఘిక సంక్షేమ హాస్టల్ లో భద్రతో కూడిన వసతి ఏర్పాటు చేస్తామని, ఈ నెల 13 నుండి మూడో విడత రిజిస్ట్రేషన్లు ప్రారంభ మవుతాయని, కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్



సెంటర్ రోజూ ఉదయం 9.30 నుండి సాయంత్రం 5.30 వరకు పనిచేస్తుందని, ఆధార్ కార్డు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో విద్యార్థులు నేరుగా కళాశాల హెల్ప్ లైన్ సెంటర్ ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, తమ వద్దకు వచ్చిన వినియోగదారులకు నకిరేకల్ ప్రభుత్వ కళాశాలలో చేరమని,చేర్పించమని చెప్పాల్సిందిగా ప్రధానాచార్యులు దుకాణాల యజమానులను ప్రత్యేకంగా కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగు,సీనియర్ అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసా చారి, శ్రీనివాస్, హరిత, మధుసూదన్ రెడ్డి,శంకర్, కార్యాలయ సిబ్బంది వెంకన్న,సయ్యద్, సుదర్శన్,కార్తీక్ కళాశాల పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.




# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన దైద రవీందర్

*నకిరేకల్. ప్రభాతవార్త. జోన్. 11*



బుధవారం రోజు మినిస్టర్ క్వాటర్స్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు !! సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని దైద రవీందర్ తనకు గిశిదిది ప్రధానకార్యదర్శి పదవి కోసం సహ కరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి రవీందర్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి, కట్టంగూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, సమరంరెడ్డి ఇంతియాజ్ మురళి మరియు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి

## -కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ ll** భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. రెవెన్యూ సదస్సుల లో భాగంగా బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నార్కట్ పల్లి మండలం, ఏపీ లింగోటం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. స్వయంగా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారికున్న భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని, ఒకవేళ ఎవరైనా రెవెన్యూ సదస్సులకు హాజరు కాలేకపోతే, ఈనెల 20 వరకు నేరుగా తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించవచ్చని స్పష్టం చేశారు.భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్టప్రకారం వెసులుబాటు ఉంటే రైతులకు మేలు చేసేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులో భూములకు సంబంధించి అన్ని రకాల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, అందువల్ల వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో స్థానిక



ఎలుఎల్.వెంకటేశ్వర్ రావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టర్ నార్కెట్‌పల్లి మండల కేంద్రంలోని 2 వ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణి స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలతో మాట్లాడి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం,చిన్నపిల్లలకు పాఠశాల పూర్వ విద్యపై తీసుకుంటున్న చర్యలు వివరించారు.ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరిని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రం లో నమోదు చేయించాలని, అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు కూడా అంగన్వాడీ లో నమోదు కావాలని, దీనిద్వారా ప్రభుత్వం వారికై ప్రవేశపెట్టిన పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు మంచి అవకాశం అని తెలిపారు.గర్భిణీ స్త్రీలు సమయానికి పరీక్షలు చేయించు కోవడంతో పాటు, పౌష్టికాహారం తీసుకోవాలని, లేనట్లయితే జన్యు లోపంతో పిల్లలు పుట్టే అవకాశాలు ఉన్నాయని, అంతేకాక పుట్టిన తర్వాత చనిపోయేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జన్యు పరమైన లోపాలతో పిల్లలు పుట్టకుండా ఉండేందుకు మేనరికం వివాహాలు, మూఢ నమ్మకాల వంటివి పాటించ వద్దని కోరారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం తో పాటు, ఐరన్ ఫోలిక్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెళ్లయిన మహిళలు గర్భిణీ కావాలనుకున్నప్పుడు 3 నెలల ముందు నుండే ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పోషకాహారంతో పాటు, మెను లో ఎగ్ బిర్యానీ ని చేర్చడం జరిగిందని, దీనివల్ల ఆరోగ్యం బాగా మెరుగవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిన్న పిల్లలతో రైమ్స్ పాడించారు. జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, నార్కెట్పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరావు, సిడిపిఓ హరిత తదితరులు ఉన్నారు.

# మహిళా కాంగ్రెస్ ను సంస్థాగతంగా బలోపేతం చేయడానికి కృషి చేద్దాం

**నకిరేకల్ ప్రభాత వార్త .జూన్ ll** తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగలి సునీతా రావు ఆదేశానుసారం ఈరోజు మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా స్థాయి మహిళా కాంగ్రెస్



విస్తృతస్థాయి సమీక్ష సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు వసంత అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరై మండల్, బ్లాక్, బూత్ స్థాయిలో మహిళా కాంగ్రెస్ ను అలోపేతం చేయడానికి మహిళా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని కమిటీల నిర్మాణం పూర్తి చేయాలని దిశ నిర్దేశం చేసిన గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ ఈ కార్య క్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, రాష్ట్ర కార్యదర్శి అరుణ జిల్లా మండలాల బ్లాకు బూతుల నుండి అధిక సంఖ్యలో మహిళలు హాజరైనారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు పరిష్కారం

**చిట్యాల రూరల్, జూన్ ll, ప్రభాతవార్త :** భూభారతి రెవెన్యూ సదస్సుల్లో దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తహసీల్దారు జి. కృష్ణ అన్నారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన



భూ భారతి రెవెన్యూ సదస్సులో వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. భూ రికార్డులో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, సాగు భూమికి అసైన్డ్ పట్టాలివ్వాలని మొదలైన సమస్యలపై రైతుల నుండి 43 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. గ్రామాల్లో రైతులకు భూ సమస్యలు ఉంటే వెంటనే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈసదస్సులో సర్వేయర్ రజనీకాంత్, ఆర్ఐ అమర్ నాథ్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శశిధర్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది కృష్ణవేణి, దయాకర్, రమేష్, హరిప్రీత్ రెడ్డి, విజయ్, ఫరీద్, నదీమ్, దయాకర్, రాంబాబు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులకు చిన్నారుల పూర్వ విద్యపై అవగాహన కల్పించిన కలెక్టర్

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 11*

నార్కెట్పల్లి మండలంలోని నార్కెట్పల్లి 1వ అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం లో భాగంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.గర్భిణీలు, బాలింతలు మరియు ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగినది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ కూడా అంగన్వాడీలో నమోదు అయ్యేలా చూడాలని, ప్రైవేట్ స్కూలుకు వెళ్లకుండా అంగన్వాడీకే అందరూ పిల్లలను పంపించాలి అని చెప్పి తల్లిదండ్రులులకు అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు కూడా అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలి అని, ప్రతి గర్భిణీ కూడా 4 ఏఎంసీ చెక్ అప్ చేయించు కోవాలి అని, అదేవిధంగా గౌరవ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఈరోజు అంగన్వాడి సెంటర్లలో ఎగ్ బిర్యానీ కూడా ప్రారంభించడం జరిగిందని వివరించారు. వారం లో రెండు రోజులు ప్రీస్కూల్ పిల్లలకి ఎగ్ బిర్యానీ అన్ని అంగన్వాడీ సెంటర్ లో అందిచడం జరుగుతుంది. ప్రైమరీ స్కూల్ పిల్లలకి ఏ విధంగా అయితే బడి గంట బెల్ కొట్టి పిల్లల్ని ప్రేయర్ కి ఆహ్వానిస్తారో అదే విధంగా అంగన్వాడీ సెంటర్లో



కూడా బెల్ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది.అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి పిల్లలతోటి సెల్ఫీ ఫొటోస్ కూడాతీసుకుని వారిని ఉత్సాహ పరిచారు. పిల్లలందరికీ కూడా చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్య క్రమానికి డిడబ్ల్యుఓ కృష్ణవేణి, సిడిపిఓ ఆగ అస్ర అంజూమ్,ఎంపీవో సుధాకర్, సూపర్వైజర్ సరిత, అంజమ్మ,ఏఎన్ఎమ్ నాగమణి, గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని దేవరకొండ మున్సిపాలిటీ





**ఆదాయం వస్తున్నా అరకొర వసతులతో కొట్టుమిట్టు లాడుతుంది**
**అధికారులలో సరైన చిత్తశుద్ధి లేకపోవడంతో లక్ష్యం గాడి తప్పుతుంది**





**దేవరకొండ, జూన్ 11, ప్రభాతవార్త:** దేవరకొండ మున్సిపాలిటీ పరిస్థితి అధ్వానంగా తయారయింది. గ్రామ, నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా హోదా పెరిగిన సమస్యలు మాత్రం వెంటాడుతూనే ఉన్నాయి. ఆశించిన మేరకు పట్టణ పారిశుద్ధం విషయంలో వెనుకబడి పోగా దానికి తగిన పురోగతి కనిపించక పోవడంతో పట్టణ ప్రజలు అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉంది. ఏ ప్రభుత్వం వచ్చినా ఎందరు అధికారులు మారిన దేవరకొండ పట్టణ ప్రజల బతుకులు మాత్రం మారడం లేదు. జాతీయ రహదారికి విస్తరణలో భాగంగా రహదారికి ఇరువైపులా పాదాచారుల కోసం అధికారులు ఫుట్ పాత్ లు నిర్మించారు. నేడు పట్టణంలోని చిన్న, పెద్ద దుకాణ యజమానులు వారి వ్యాపారాల కోసం ఫుట్ పాత్ లను అక్రమించు కున్నారు. దీంతో పాదాచారులు నడవలేని దుస్థితి పట్టణంలో నెలకొంది. నేటికీ ఈ ఫుట్ పాత్ సమస్య బావిలో కప్పలా ఉండి పోయింది. గతంలో గ్రామ, నగర పంచాయతీగా ఉన్న దేవరకొండ, అనంతరం 2018 సంవత్సరంలో మున్సిపాలిటీగా మారింది. ప్రస్తుతం మున్సిపాలిటీ విస్తీర్ణం 26.27 ఎస్ క్యూ కి.మీ , 20 వార్డులు, నివాస గృహాలు 8489 , పట్టణ జనాభా 36245, ఓటర్లు 21590 వేలకు పైగా ఉన్నాయి. ఆస్తి పన్ను, నీటి పన్ను, లే అవుట్ ఫీజు, భవన నిర్మాణ అనుమతుల ఫీజు, మంచినీటి నల్ల కనెక్షన్ ఫీజు, మొదలగు వివిధ రకాల పన్నులు మున్సిపాలిటీకి ప్రజలు కట్టాలి. ప్రతి సంవత్సరానికి దేవరకొండ పట్టణ ప్రజలు పనులు రూపంలో సుమారు 3 కోట్లకు పైగా కడతారు. అధిక మొత్తంలో ఆదాయం వస్తున్నా నేటికీ పట్టణ ప్రజలు మాత్రం మున్సిపాలిటీ అందించే అరకొర వసతులతో కొట్టుమిట్టులాడుతున్నారు. పలు కాలనీలా రోడ్లు మాత్రం అధ్వానంగా ఉండడంతో నడవడానికి ప్రజలు, స్కూల్ విద్యార్థులు, వృద్ధులు, వాహన దారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. కొన్ని కాలనీలలో మరి బురదలో నడవక తప్పదు. మిషన్ భగీరథ పేరుతో కాలనీలలో రోడ్లను తవ్వి అసంపూర్తిగా పూడ్చడం ద్వారా దుమ్ము, దూళి రావడమే గాక అదే క్రమంలో చినుకు పడితే చాలు రోడ్లు కాలనీ అనే తేడా లేకుండా చిత్తడిగా మారుతున్నాయి. ప్రస్తుతం మున్సిపాలిటీ అభివృద్ధి మాత్రం ఘోరంగా మారింది. పలు కాలనీలలో సిసి రోడ్లు, లైట్లు లేవు, గుంతల రోడ్లతో ప్రజలు ప్రతిరోజు భయ పడుతున్నారు. అధికారులలో సరైన చిత్తశుద్ధి లేకపోవడంతో లక్ష్యం గాడి తప్పు తుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. అధికారులు వేలకు వేలు వేతనాలు తీసుకుంటూ ప్రజలకు మాత్రం న్యాయం చేయలేక పోతున్నారు. పన్నుల రూపంలో ప్రజలను ముక్కు పిండి వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ వారికి సమయానికి సేవలందించలేకపోతున్నారని విమర్శలు నేటికీ ప్రజల నుండి వెలు వెత్తు తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలలో మొత్తం ఇదే తంతు నడుస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మున్సిపాలిటీ అధికారుల పని తీరును పర్యవేక్షించి ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## 68 లక్షల 70 వేల 800 మొక్కలు నాటేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి

**స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్**



**నల్గొండ ప్రభాతవార్త, జూన్ 11** వనమహోత్సవం కింద ఈ సంవత్సరం జిల్లాలో నాటే మొక్కల ఏర్పాట్లపై బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో నాటనున్న 68 లక్షల 70 వేల 800 మొక్కలలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా 39 లక్షల 51,700 లు,వ్యవసాయ శాఖ ద్వారా 7 లక్షల 66 వేలు, ఉద్యాన శాఖ ద్వారా 6 లక్షల 38,000 ,మున్సిపాలిటీల ద్వారా 8 లక్షల 20 వేల మొక్కలు నాటేందుకు లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఆయన తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమం సందర్భంగా జిల్లా అధికారులు వారి లక్ష్యాన్ని తప్పని సరిగా పూర్తి చేసేలా చర్యలు తీసు కోవాలని చెప్పారు. జిల్లా అటవీ శాఖ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ వనమహోత్సవం కింద ఆయా శాఖలు వారికి నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించడమే కాకుండా, జియో ట్యాగింగ్ చేయాలని, నర్సరీలను మ్యాచింగ్, బ్యాలింగ్ చేయాలని ,అంతేకాక ప్రముఖులు మొక్కలు నాటేందుకు ఒక విఐపి స్థలాన్ని గుర్తించాలని చెప్పారు. మొక్కలు నాటే విషయంలో సాంకేతిక సలహాలు, సూచనలను అటవీ శాఖ ఎప్పటి కప్పుడు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం వనమహోత్సవం కింద "ప్రతి ఒక్కరూ వారి అమ్మగారి పేరు పై ఒక మొక్క నాటుదాం" అనే అంశాన్ని తీసుకోవడం జరుగు తుందని, పాఠశాల విద్యార్థుల పై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి వారి ద్వారా మొక్కలు నాటించడం జరుగుతుందని, అందువల్ల జిల్లా విద్యాశాఖ ప్రతి పాఠశాలలో మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించా లన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖలు వారు నాటిన మొక్కలకు సంబం ధించి తప్పని సరిగా డాక్యుమెంటేషన్ ను తయారు చేయాలని ,జల సంరక్షణ అభియాన్ కింద వివిధ రకాల పనులు చేపట్టడం జరిగిందని ,ఆ పనులు చేసిన చోట మొక్కలు నాటేందుకు అవకాశం ఉన్నందున ఆ స్థలాల్లో మొక్కలు నాటాలని, అన్ని మొక్కలతో పాటు,ఇంటి పెరట్లో నాటే మొక్కలు, ఈత మొక్కలు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు.డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జడ్పీ ఇన్చార్జి సీఈఓ శ్రీనివాస రావు,వ్యవసాయ అధికారి శ్రవణ్, ఎక్సైజ్ అధికారి సంతోష్, డీఈవో బిక్షపతి మాట్లాడారు.

## కట్టంగూర్ లో అంగన్వాడీల బడిబాట



**కట్టంగూర్, జూన్ 11, ప్రభాతవార్త** మండల కేంద్రమైన కట్టంగూర్ లో బుధవారం అంగన్వాడి కేంద్రం 1, 2ల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బడిబాట నిర్వహించారు. ఈ సందర్భం గా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు నరేష్ మాట్లాడుతూ మూడు సంవత్స రాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, పిల్లల భవిష్యత్తు ఎదుగుదల పోషక ఆహారం, అంగన్వాడీ విద్యతో ప్రారంభమవు తుందన్నారు. అంగన్వాడి పిల్లల విద్యకు మొదటి అడుగని, తల్లి బిడ్డ సంక్షేమం అంగన్వాడి కేంద్రం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, నీలిమ, నీరజ, అంగన్వాడీ టీచర్లు ఎరుకల పద్మావతి, మేకల బిక్షమమ్మ, ఆశా వర్కర్లు, అంగన్వాడి ఆయాలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## డిండిలో ఘనంగా ఏరువాక పౌర్ణమి ఉత్సవాలు



**డిండి, జూన్ 11, ప్రభాతవార్త** తొలకరి చినుకులు పడి భూమి మెత్తబడిన తర్వాత వ్యవసాయ పనులు ప్రారంభించడానికి రైతులు జరుపుకునే పండుగ ఏరువాక పౌర్ణమి. ఇట్టి పండుగని డిండి పట్టణంలో గ్రామ రైతులు మొట్ట మొదటి సారిగా రైతు నేస్తండిండి వారి ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు పశువులను పూల దండలతో అలంకరించి కాడి, నాగలి పూజ చేసి భూమి పూజ నిర్వహించిన అనంతరం డిండి గ్రామ పుర వీధుల గుండా ఎడ్ల బండ్లతో డప్పులు, మేళా తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. తదనంతరం గ్రామ పురోహితులతో స్థానిక మార్కెట్ యార్డ్ వద్ద ధరణి పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం స్థానిక రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు నేస్తం సభ్యులు భయ్యా మల్లయ్య యాదవ్, గొడుగు తిరుపతయ్య, దుబ్బ రాకేష్ రెడ్డి,గొడుగు రాజు, మాడ్గుల సైదులు, గుడి మల్లయ్య,గొడుగు రాజు, ప్రవీణ్ రెడ్డి గుర్రంసురేష్, నల్లగంతుల రవి, సాయిబాబ, బలుమూరి కామోజి, వెంకటేష్, మూడవత్ శ్రీను, మూడవత్ కిషన్, మూడవత్ పర్వతాలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం ఇంటింటి సౌభాగ్యం

*జూన్ 11 ప్రభాతవార్త తిప్పర్తి*



పాదూరి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుతుందని తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాదూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు తిప్పర్తి మండలంలోని మామిడాల లో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు కొండేటి దుర్గా. కొత్తపల్లి సువార్త ఇంటి భూమి పూజ కార్యక్రమాన్ని మాజీసర్పంచ్ బొల్లెద్దు నాగరాణి అంబేద్కర్ తో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా పాదూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందజేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని మండల అభివృద్ధి అధ్యయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మరిన్ని నిధులు తో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి నిరుపేదకు ఇండ్లు ఇచ్చి వారి కల నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మామిడాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అప్పల వెంకన్న. నగిరి వెంకన్న. ఆళిదాస్ నాగరాజు. కందుల సైదులు. గోనె కరుణాకర్. బోడ రాజశేఖర్ మోష కొత్తపల్లినవీన్. కలమ్మ. నాగలక్ష్మి. శ్రీను తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి రెవెన్యూ సదస్సులు

**నాయబ్ తహశీల్దార్ ప్రాంక్లిన్ ఆల్బర్ట్**



**కట్టంగూర్, జూన్ 11, ప్రభాతవార్త** గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూముల సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర భారతి చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులను నిర్వ హిస్తుందని కట్టంగూర్ మండల డిప్యూటీ తహశీల్దార్ ప్రాంక్లిన్ ఆల్బర్ట్ పేర్కొన్నారు. బుధవారం రెవిన్యూ శాఖ అధ్వర్యంలో మండలంలోని కట్టంగూర్, వరద, గ్రామాలలో రెవెన్యూ సదస్సు లను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ప్రాంక్లిన్ ఆల్బర్ట్ మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే భూ భారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియో గం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వివిధ రకాల భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మాలలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రియదర్శిని, జూనియర్ అసిస్టెంట్ భాగలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీయస్ సేవలను పొందాలి

**చిట్యాల, జూన్ 11, ప్రభాతవార్త** ఐసీడీయస్ ఆధ్వర్యంలో గ్రామాలలోని అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. చిట్యాలలోని ఐసీడీయస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని ఇతర సేవలను పొందాలని సూచించారు. అనంతరం అంగన్వాడి కంద్రాలలో వారానికి రెండుమార్లు ఎగ్ బిర్యాని భోజనాన్ని అందించనున్న కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీఓ జయలక్ష్మీ, ఎంఈఓ సైదానాయక్ ఏపీడీపీఓ వెంకటమ్మ. సూపర్వైజర్ సునిత, అంగన్వాడి టీచర్లు అరుణ. అపర్ణ బుజ్జమ్మ, మమత, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి పాల్గొన్నారు.

# 17న రజకుల మహాధర్నా జయప్రదం చేయండి

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 (ప్రభాతవార్త)

హైద్రాబాద్‌లో ఈనెల 17న జరిగే ఉచిత విద్యుత్, సంక్షేమ పథకాల అమలు, పెండింగ్ బిల్లుల పరిష్కారం కోరుతూ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య పిలుపునిచ్చారు. బుధవారం హుజూ ర్‌నగర్ పట్టణంలో మహాధర్నా కరప త్రాలను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ రజక, నాయిబ్రాహ్మణ వృత్తిదారుల ఉచిత విద్యుత్ పథకం, పెండింగ్ బకాయిలు, బిల్లులు వెంటనే చెల్లించాలని విద్యుత్ అధికారుల వేధింపులు ఆపాలని కోరారు. రజకులకు



అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకం ఎల్‌టి 2 కేటగిరి నుంచి ఎల్‌టి 4 కేటగిరికి మార్చాలని, మోడ్రన్ దోభీఘాట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ పథకానికి రాష్ట్రంలో 1లక్ష 12,586 విద్యుత్ కనె క్షన్లు ఉన్నాయని, వీటిలో భాగంగా రజకులకు రూ.187 కోట్లు, నాయి బ్రాహ్మణులకు రూ.43 కోట్లు పెండింగ్ బకాయిలు విద్యుత్ శాఖకు ప్రభుత్వం చెల్లించాలని కోరారు. రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంతోపాటు రజకవృత్తిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థా యిలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కన్వీనర్ కోరుట్ల శ్రీనివాస్,రాష్ట్ర కమిటి సభ్యుడు నట్టు శ్రీనివాస్,పట్టణ లాండ్రి అసోసియేషన్ అధ్యక్షుడు ఇందిరాల నర్సయ్య,నాయకులు అలవాల అంజి,ఇందిరాల రాంబాబు,అలవాల ఉపేందర్,ఇందిరాల పిచ్చయ్య, నర్సింహారావు, చిలకరాజు సైదులు,పూసపాటి నర్సింహారావు, పగిళ్ల నారాయణ,దుగ్గి నర్సింహారావు,కోరుట్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా అరకల పండుగ

మేళ్లచెరువు జూన్ 11 (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా తరతరాల నుంచి వస్తున్న ఆచారం ప్రకారం రైతులంతా అరకల పండుగను ఉత్సాహభరితంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రైతులంతా తమ తమ ఎద్దులను, కోడెలను నీటితో శుభ్రపరిచి పసుపు, కుంకుమలతో బొట్టు పెట్టి ఎద్దులపై, కోడెలపై రాముడు, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు అనే పేర్లు రాసి నీటితో శు భ్రం చేసిన అరకలను కట్టి పురవీధులలో మేళతాళములతో, భజన



కోలాటములతో అరకల ఊరేగింపు కార్య క్రమాలను నిర్వహించి అరకల గణపతి దేవాలయం ప్రాంగణంలో అరకలను మూడు సార్లు ప్రదక్షణలు చేసి పూజలు చేసి ఈ సంవత్సరంలో పంటలు పుష్కలంగా పండాలని,






పా డి ప ం ట లు పుష్కలంగా లభించాలని గణపతిస్వామివారిని ప్రార్థించారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఏరువాక పౌర్ణమి అరకలపండుగలను రైతులంతా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో వేలాది మంది రైతు కుటుంబాలు పాల్గొన్నారు.

# టెన్త్‌లో మండల టాపర్ కావ్యను సత్కరించిన కలెక్టర్

అనంతగిరి జూన్ 11 (ప్రభాత వార్త):

పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు, ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాళ్లకు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రశంసాపత్రాలు అందజేసి, అభినందించారు.ఇందులో భాగంగా శాంతినగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పగిడిపాల కావ్య 551/600 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానం సాధించినందుకు గానూ కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సత్కరించారు.విద్యార్థిని కావ్య తోపాటు తో పాటు విద్యార్థిని విజయంలో అత్యుత్తమ కీలక పాత్ర పోషించినందుకు హెచ్‌ఎం పురుషోత్తంరావును కూడా సత్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ,వారు సాధించిన విజయాలను కొనియాడారు.10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించి పై చదువులో కూడా ఇలాగే రాణించి పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్చాలని మరియు వారి పిల్లలకు




ఉజ్వల భవిష్యత్తును అందించడానికి యాజమాన్యానికి సహకారం అందించాలని ఆయన కోరారు.అదేవిధంగా విద్యార్థులకు వివిధ టాలెంట్ టెస్టుల ద్వారా ప్రతిభను వెలికితీస్తున్న పాలవరం జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావును జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. .ఈ సన్మాన కార్యక్రమంలో డీఈవో కే అశోక్, ఎంఈఓ తల్లాడ శ్రీనివాసరావు,మండల పాఠశాలల బోధకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి : జూన్ వెస్లీ

హుజూర్ నగర్ టౌన్, (ప్రభాతవార్త

:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను, వాగ్దానాలను అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జూన్ వెస్లీఅన్నారు. బుధవారం పట్టణంలో జరుగుతున్న పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ చేసిన ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదన్నారు అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి కొత్తగా ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. రైతులకు రైతు భరోసా సకాలంలో అందటం లేదని, వ్యవసాయ కూలీలకు ప్రకటించిన రూ.12 వేల హామీ అమలు కాలేదు అన్నారు. మహిళలకు రూ 2,500లు అమలుకు నోచుకోలేదని, ఎస్సీ, ఎస్టీలకు అభయ హస్తం పేరిట రూ 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇస్తామన్న ఇప్పటివరకు అతీగతీ లేదన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేదు అని రాష్ట్రం అప్పుల పాలు సాకు చూపెట్టి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వాయిదా వేయాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. రైతులకు సకాలంలో విత్తనాలు అందడం లేదన్నారు. కల్తీ విత్తనాల వల్ల రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని కల్తీ విత్తనాలు అరికట్ట డంలో ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష బి ఆర్. ఎస్ పార్టీలు కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరోపణలు,ప్రతి ఆరోపణలు చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప రాష్ట్రంలో కొత్తగా నూతన సాగు ప్రాజెక్టులు ఊసే లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు లకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.. రాష్ట్రంలో ఇప్పటికే 12 గురుకుల పాఠశాలలు మూతపడ్డాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు నియంత్రణ వెంటనే చేపట్టాలన్నారు. అటవీ ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలన్నారు. పాకిస్తాన్ తోచర్చలు జరపడానికి కేంద్ర ప్రభుత్వానికి



సమయం ఉంటుంది గానీ మావోయిస్టులతో చర్చలు జరపడానికి సమయం ఉండదా అని ప్రశ్నించారు. మావోయిస్టులను చత్తీస్ గఢ్ అడవుల నుండి వెళ్లగొట్టి అక్కడ కార్పొరేట్ శక్తులకు ఎర్ర తివాచీ పరిచేందుకు కేంద్ర ప్రభుత్వము ప్రయత్నిస్తుంద న్నారు.. శిక్షణ తరగతుల్లో ప్రజా సంఘాల నిర్మాణం, మతం, మతోన్మాద రాజకీయాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో సభ్యులు అబ్బాస్, నాగార్జున రెడ్డి, వెంకటేశ్వర్లు, యాదగిరి రావు, రమేష్, పాండు, రాములు, సైదులు, కోట గోపి, పల్లె వెంకట్ రెడ్డి, దుర్గి బ్రహ్మం, పోసనబోయిన హుస్సేన్, కొదమ గుండ్ల నగేష్, మాలోతు బాలు నాయక్, సిరికొండ శీను, తంగేళ్ల వెంకట చంద్ర, శీలం శీను, పాల్గొన్నారు

## శతాధిక వృద్ధుడి జన్మదిన పండుగ
## 99 మంది కుటుంబ సభ్యుల నడుమ వేడుకలు



నడిగూడెం, జూన్ 11, (ప్రభాతవార్త):

చాకిరాల గ్రామంలో శతాధిక వృద్ధుడు గరిడేపల్లి కోటయ్య 100 వ జన్మదిన వేడుకలను 99 మంది కుటుంబ సభ్యుల మధ్య బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు .కోటయ్యకు వంద సంవత్సరాలు నిండిన సందర్భంగా గ్రామంలో ఆయన ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు వారి పిల్లలు మనవళ్ళు, మనవరాళ్ళ ,ముని మనవళ్ళు మనవరాళ్ళ మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కుమారులు కుమార్తెలకు పెళ్లిళ్లు కావడంతోపాటు వారి పిల్లలకు కూడా పెళ్లిళ్లు జరగగా పలు ప్రాంతాల్లో స్థిరపడిన వారు ఉద్యోగాల్లో ఉన్న కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి ఆనందంగా గడిపారు. కోటయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఆయన కుమార్తెలు లక్ష్మి మ్మ, వెంకటరమణ, గురువమ్మ , నక్కుబాయి కుమారులు గరిడేపల్లివెంకటేశ్వర్లు ,రాములు కుటుంబ సభ్యులు ఉన్నారు.



# గిరిజన హామీల అమలుకై ఉద్యమం

హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 (ప్రభాతవార్త)

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం గిరిజనులకు ఇచ్చిన 16 హామీలలో ఒక్కటి కూడా అమలు చేయలేదని వాటిని వెంటనే అమలు చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్రీరామ్‌నాయక్, జిల్లా అధ్యక్షులు మాలోతు బాబునాయక్‌లు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను వందరోజుల్లో అమలు చేస్తామని ప్రకటించి మోసం చేశారని అన్నారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి భూక్యా పాండునాయక్,తేజావత్ స్వామినాయక్,శంభయ్య,లక్ష్మణ్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా



## శ్రీగణపతిస్వామివారికి హోమములు

మేళ్లచెరువు జూన్ 11 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీఅరకల గణపతి ఆలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నే శ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి దేవాలయంలో బుధవారం ఏరువాక పూర్ణిమ సందర్భంగా సహస్ర నామ అర్చనలు, పంచామృత అభిషేకములు, మంగళ హారతులు, శ్రీలక్ష్మిగణపతి హోమములు, దైవ నామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాత వాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజి వెంకట నారాయణ,వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొ న్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలోఅంతరాయం

నేరేడుచర్ల జూన్ 11 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలం33/11 కె.వి దిర్శించర్ల సబ్ స్టేషన్ పరిధిలో 11 కె.వి నేరేడుచర్ల టౌన్1 ఫీడర్ కింద నేరేడుచర్ల జానపాడు రోడ్ లో మజీద్ దగ్గర ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ప్రక్కన సెంట్రల్ లైటింగ్ కొరకు నూతన ట్రాన్స్ ఫార్మర్ఏర్పాటులో భాగంగా విద్యుత్ పనులు




# రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## -నాయబ్ తహశీల్దార్ రజనీకాంత్

*మిర్యాలగూడ, మే 11 ప్రభాతవార్త*

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి (అర్ఓఅర్-2025) చట్టం అమలులోభాగంగా ఈనెల 3 నుండి 19 వరకు రెవిన్యూ గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ దస్సులను రైతులు సద్వినియోగంచేసుకోవాలని మిర్యాలగూడ నాయబ్ తహశీల్దార్ రజనీకాంత్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం గ్రామంలో అర్ఐ సత్యనారాయణతో కలిసి నిర్వహించిన సదస్సులలో రైతుల నుండి పలు సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. రైతుల సౌకర్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు నిర్వహించే రెవిన్యూ సదస్సులలో రైతులు సమస్యలుంటే నేరుగా రెవిన్యూ సిబ్బందిని సంప్రదించి తమ సమస్యల పరిష్కారం



తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు కత్తి శంకర్‌రెడ్డి, మృదుల, శంకర్, గ్రామ కార్యదర్శి జగదీష్, నాయకులు ఊట్ల వెంకటేశ్వర్‌రావు, దైద మురళీమోహన్, గ్రామ సిబ్బంది దైద నాగయ్య, ముద్దం మట్టయ్య, నీరుడు రాములు తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు లో విద్యార్థుల కు స్కూల్ యూనిఫామ్ ల అందచేత

*మాడుగులపల్లి, జూన్ 11ప్రభాత వార్త*

మండలంలోని పాములపహాడ్ జెడ్పిఎచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మా రెడ్డి తో కలసి విద్యార్థులకు అందచేసిన ఏపీఎం బాషపాక చంద్రశేఖర్. మండలంలోని 40 ప్రభుత్వ పాఠశాలలకు పాటు కేజీబీవీ పాఠశాల, కళాశాల లకు కలిపి మొత్తం మండల వ్యాప్తంగా, 1533 యూనిఫామ్స్ స్టిచింగ్ పూర్తి చేసినట్లు, త్వరలో అన్ని పాఠశాలల విద్యార్థుల కు అందచేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీసీ పుట్టల



నాగయ్య, గ్రామాస్వయం సహాయక సంఘం అధ్యక్షురాలు, అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ చైర్పర్సన్స్ దుర్గం లక్షీ ్మ, యాతం మణెమ్మ విఓఏ లు యాదమ్మ, పావని సిఆర్పి ఈ పి ఉషా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫార్మర్ ఐ డీ కోసం చివరి గడువు

*మాడుగులపల్లి, జూన్ 11ప్రభాత వార్త*



మండలంలోని, ఇంకా ఎవరైనా ఫార్మర్ ఐ డీ కోసం దరఖాస్తూ చేసుకొని రైతులు ఉంటే గురువారం నాడు మండల వ్యవసాయ కార్యాలయం లో, భూమి పాసు పుస్తకం, ఆధార్ తో లింక్ ఉన్న, ఫోన్ నెంబర్ ను వెంట తెచ్చుకొని, 11అంకెలతో అనుసంధానించే, ఫార్మర్ ఐ డీ పొందాలని, ఇది కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు కీలకం కానుందని, మండల వ్యవసాయ అధికారి శివరాం తెలిపారు.

# ప్రభుత్వ ప్రోత్సాహకాల్ని సద్వినియోగం చేసుకోవాలి.

*త్రిపురారం. ప్రభాతవార్త:*

పేద, మధ్యతరగతి పిల్లలకు ఉచిత ప్రభుత్వ విద్యను చేరువ చేసే దిశలో ప్రభుత్వ పాఠశాలలో చదివే ఆయా కేటగిరీల విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పాలు ప్రోత్సాహకాలని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి అన్నారు. బుధవారం స్థానిక మండల వనరుల కేంద్రంలో మండలంలోని వివిధ యాజమాన్యాల పరిధిలో పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దు స్తులను ఎంఈఓ రమావత్ రవి నాయక్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పటిష్టతే ద్యే యంగా ప్రజా భాగస్వామ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆచార్య జయశంకర్ బ డిబాట లో అన్ని వర్గాల వారు పాల్గొని ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించి బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యాపరంగా మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవాలని, అందుకు ఇటీవల ప్రకటించిన పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలే నిదర్శనమ న్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల పటిష్టతలో భాగంగా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తదితర సౌకర్యాల కొరకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏపిఎం. అశోక్ కుమార్, స్థానిక పంచాయతీ కోడి రెక్కరాజేందర్ ప్రధానోపాధ్యాయులు వాసు, సీసీలు దేవ్ సింగ్, హేమ నాయక్ తదితరులున్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

*వేములపల్లి,జూన్ 11ప్రభాత వార్త*



వేములపల్లి మండలం ఎన్ఎస్పి క్యాంపు అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ గారి ఆదేశానుసారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ చంద్రకళ గారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం నాకు మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తల్లులకు అవగాహన కల్పించారు పిల్లలకు పౌష్టికాహారము అందించి ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తారని పిల్లలని అంగన్వాడి కేంద్రంలో జాయిన్ చేయాలని తెలియజేసినారు అలాగే ర్యాలీ తీయడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ ప్రోగ్రామ్ లాంచ్ చేయడం జరిగింది. పిల్లలకు తల్లులకు ఎగ్ బిర్యానీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపివో చంద్రకళ , సూపర్వైజర్ పరిమి రజిని ,గ్రామ పెద్దలు మాలే కాంత రెడ్డి , రావు ఎల్లారెడ్డి , రేగటి రవీందర్ రెడ్డి , నార్ల కంటి సుధాకర్ ,హెల్త్ సూపర్వైజర్ శాంతా , అంగన్వాడీ టీచర్స్ శోభారాణి ,రోజా ,జయమ్మ, శశికళ ,రజిత ,నిర్మల ,ఆశ వర్కర్ కౌసల్య ,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ కృషి అభినందనీయం.

*మిర్యాలగూడ. జూన్ 11 ప్రభాతవార్త:*

మిర్యాలగూడ నియోజకవర్గం శ్రమిస్తూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న బాలు అభివృద్ధి సంక్షేమ పథకాలు పేదలకు అందించడంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) చేస్తున్న కృషి అభినందనీయమని పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. 25 వ వార్డు ఇంచార్జి గోదాల జానకి రామ్ రెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని 19వ వార్డుకు చెందిన డబ్బింగ్ కార్ మల్లేష్ కు రూ 56,500/ విలువ గల చెక్కును వార్డ్ పార్టీ ఇన్చార్జి బెజ్జం నాగరాజు తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించే లక్ష ్యంతో ప్రభుత్వ సహాయం గా అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరం లాంటిదని, అం దుకు సహకరిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, చిలుకూరు బాలు. లక్ష ్మణ్, బంటు శ్రీనివాస్, శ్రీనివాస్ రాథోడ్, బి ఎల్ ఆర్ బ్రదర్స్ తదితరులున్నారు

# నేడు ఎక్సైజ్ కార్యాలయంలో బహిరంగ వేలం

## -మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి

*మిర్యాలగూడ, మే 11 ప్రభాతవార్త*

ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, నల్లగొండ జిల్లా అదేశానుసారం ఈనెల 12న మిర్యాలగూడ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ ఎల్. మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఐదు కేసుల్లో జప్తు చేసిన 8 ద్విచక్రవాహనాలకుమిర్యాలగూడ ఎక్సైజ్‌స్టేషన్‌లో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసక్తి గల వారు ఈనెల 12న ఉదయం11గంటలకు జరిగే వేలంలో పాల్గొనాల్సిందిగా సిఐ కోరారు. అయన వెంట ఎస్ఐలు ఎల్. లావణ్య, ఫర్వీన్‌లున్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట

*వేములపల్లి,జూన్ 11 ప్రభాతవార్త*



పరిధిలోగల వేములపల్లి మండలం ఎన్ఎస్పి క్యాంపు అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ గారి ఆదేశానుసారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ చంద్రకళ గారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం నాకు మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తల్లులకు అవగాహన కల్పించారు పిల్లలకు పౌష్టికాహారము అందించి ఆటపాటల ద్వారా విద్య నేర్పిస్తారని పిల్లలని అంగన్వాడి కేంద్రంలో జాయిన్ చేయాలని తెలియజేసినారు అలాగే ర్యాలీ తీయడం జరిగింది. అంగన్వాడి కేంద్రంలో ఎగ్ బిర్యానీ ప్రోగ్రామ్ లాంచ్ చేయడం జరిగింది. పిల్లలకు తల్లులకు ఎగ్ బిర్యానీ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపివో చంద్రకళ గారు, సూపర్వైజర్ పరిమి రజిని ,గ్రామ పెద్దలు మాలే కాంత రెడ్డి గారు, రావు ఎల్లారెడ్డి గారు, రేగటి రవీందర్ రెడ్డి గారు, నార్ల కంటి సుధాకర్ గారు ,హెల్త్ సూపర్వైజర్ శాంతా గారు, అంగన్వాడీ టీచర్స్ శోభారాణి ,రోజా ,జయమ్మ, శశికళ ,రజిత ,నిర్మల ,ఆశ వర్కర్ కౌసల్య ,తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# అద్వానంగా నారాయణపురం కన్నెకల్ దారి

*మాడుగులపల్లి, జూన్ 11ప్రభాత వార్త*



మండలంలోని, నారాయణ పురం నుంచి కన్నెకల్ కు, వరద కాలువ వెంట వెళ్లే దారిని పునరుద్ధరించాలని పూర్తిగా కంకర తేలి, గుంతల మయంగా ఉందని, అటుగా వెళ్లాలంటేనే వాహనదారులకు ఇబ్బందిగా ఉందని, మునుముందు వర్షాలు పడితే ఇంకా రోడ్డు గుంతలు గా ఏర్పడి, రాక పోకలకు మరింత ఇబ్బందిగా ఉంటదని, ప్రభుత్వ పెద్దలు, అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టెందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# గ్రామాల, పాఠశాలల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**మేళ్లచెరువు జూన్ 11 ప్రభాతవార్త**



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల స్థాయి ఉపాధి హామీ శిక్షణ సదస్సులో, మండలస్థాయి గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కోఆపరేటివ్ బ్యాంకుల అధికారి సురావచల పద్మ, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల ఆరోగ్యములను కాపాడేందుకు గ్రామ పరిశుభ్రత, పురవీధుల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థుల ఆరోగ్యములను కాపాడేందుకు ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, దోమలను నివారించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బడిబాట– అమ్మమాట – అంగన్‌వాడీ బాట గురించివివరించారు. గ్రామీణ ప్రజలంతా అంగన్‌వాడీలను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు బలమైన పోషకాహారములు ఉచితంగా అందజేస్తున్నామని ప్రతి ఒకరు ఉపయోగించుకోవాలని, మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలల సదుపాయాలు, సౌకర్యాలు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలన్నారు. నర్సరీలలో మొకలు పెంచుట, వన మహోత్సవం, హరితహారం, పల్లె ప్రకృతివనములు గురించి వివరించారు. ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామాలు, వ్యవసాయ భూములు. నిరుపేద కూలీలు అభివృద్ధి చెందాలని అన్నారు. హైద్రాబాద్‌లో శిక్షణ పొందిన ఈసి అల్లుబెల్లి సందీప్‌రెడ్డి ఉపాధి హామీ సిబ్బందికి నాణ్యమైన పనుల గురించి, నిధులు సద్వినియోగం గురించి సుదీర్ఘంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో ఏపివో కన్నెకంటి శైలజ, ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగేంద్రబాబు, షేక్ రషీద్, బండి రామకృష్ణ, బాణోతు సునిత, కాంపాటి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్యామ్‌కుమార్, గోరుగంటి దీప్తి, అంబటి రాంబాబు, బండారు కృష్ణవేణి, మేడిపల్లి అశ్విని, కృష్ణ, దేవిరెడ్డి అరుణ, ధరావత్ బోయ నాయక్, బుంగిరెడ్డి వెంకటరెడ్డి, లకావత్ సైదావతి, వీరయ్య, శివ, నాగు, మాధవి, నజీర్, మరియమ్మతోపాటు పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు 12 వేల రూపాయల ఆత్మీయ భరోసా అందించాలి

**నేరేడుచర్ల జూన్ 11 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ వేరకు ఉపాధి కూలీలకు సంవత్సరానికి 12,000 ఆత్మీయ భరోసా వెంటనే అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుడిమాండ్ చేశారు, బుధవారం ఆయన నేరేడుచర్ల మండలం తెలగ రామయ్య గూడెం గ్రామంలో జరిగిన మండల వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించుకునేందుకు ఐక్య ఉద్యమాలు నిర్మించుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సాధించుకునేందుకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించామని యూపీఏ 1 ప్రభుత్వ హయాంలో కనీస ఉమ్మడి కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద వ్యవసాయ కార్మికులకు జీవిత భద్రత కల్పించేందుకు సాధించుకున్న ఆ పథకాన్ని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వ ఓ పక్క కుట్ర పన్నుతుందని, ప్రతి బడ్జెట్లో నిధుల కోత విధిస్తూ మెల్లమెల్లగా ఉపాధి హామీ పథకాలు ఎత్తివేసేందుకు కేంద్రం చేసిన ప్రయత్నాలను అడ్డుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ సంవత్సరానికి 12 వేల రూపాయలతో పాటు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఉపాధి కూలీకి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో ప్రథమ ప్రాధాన్యత పేద వ్యవసాయ కార్మికులకు ఇవ్వాలని, సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి రోజులు 700 రూపాయల వేతనం అందించాలని కోరారు, ఈ సమావేశానికి సోమగాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను సోమ గాని ప్రసాద్ యల్లావుల నరేష్ చలక మీది ప్రసాద్ తదితరులుపాల్గొన్నారు

# గంగయ్య కుటుంబానికి పి ఆర్ టి యు చేయూత

**నేరేడుచర్ల జోన్ 11 ప్రభాతవార్త**



ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ఉపాధ్యాయుడు ఎర్రగొర్ల గంగయ్య కుటుంబానికి పి ఆర్ టి యు నేరేడుచర్ల పిఆర్ టీ యుమండల శాఖ అధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన 55000 రూపాయలను ఆయన సతీమణి ఎర్రగొర్ల పుష్పలత కు బుధవారం మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణ రెడ్డి పి ఆర్ టి యు సీనియర్ నాయకులు జిల్లా ప్రభాకర్ రెడ్డి లు అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగొర్ల గంగయ్య మరణం పి ఆర్ టి యు సంఘానికి తీరని లోటు అని ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయమును అందించిన మండల శాఖ ఉపాధ్యాయ ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి కందుల సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ ఎం సత్యనారాయణ రిటైర్డ్ టీచర్ కృష్ణయ్య మండల ఉపాధ్యాయులు జె శ్రీనివాస్ ఎం వెంకట్ రెడ్డి ఎన్ విజయకుమార్ కందుల వారి గూడెం మాజీ సర్పంచ్ వేము ప్రశాంత్ రెడ్డి బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# శివాలయం రాజగోపురం నిర్మాణానికి కృషి

**హుజూర్ నగర్ టౌన్, జూన్ 11, ప్రభాతవార్త :**

పట్టణంలోని శ్రీ పార్వతి సహిత భీమ లింగేశ్వరస్వామి దేవాలయంలో రాజగోపురం, ప్రహరీ గోడ, కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు శివాలయ భక్త బృందం ప్రతినిధి గజ్జి ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణం లోని శివాలయంలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడు తూ. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు శివాలయ భక్తుల సహకారంతో సుమారు కోటి రూపాయల వ్యయం తో ఆలయం రాజగోపురం, ప్రహరీ గోడ, డ్రైనేజీ పనులు, అంతర్గత రహదారుల సీసీ రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. అతి పురాతనమైన శివాలయం ఆలయ అభివృద్ధి లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. అలాగే శివాలయంలో కళ్యాణ మండపానికి కూడా సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండా రెడ్డి, శివాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గుండా శ్రీనివాసరావు, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, చిన్నం శ్రీనివాస రావు,



కె నాగేశ్వర్, కీత మల్లికార్జున రావు, వేముల బాలరాజు, వెంకటేశ్వర్లు, పల్లపు రామకృష్ణ, శివాలయ భక్త బృందం పాల్గొన్నారు.




## చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలి

**మేళ్లచెరువు జూన్ 11 ప్రభాతవార్త**



మండలకేంద్రమైన మేళ్లచెరువులో బుధవారం 4వ అంగన్‌వాడీ కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకుల అధికారి సురావచల పద్మ, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. తదుపరి అమ్మమాట –అంగన్‌వాడీ బాట కార్యక్రమాలలో, ర్యాలీలలో ఇంటింటి ప్రచార కార్యక్రమాలలో పాల్గొన్నారు. 3 సంవత్సరాలు నిండిన చిన్నారులందరినీ అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని గ్రామ ప్రజలందరినీ కోరారు. ఈ కార్యక్రమాలలో ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఉల్లి ప్రియాంకతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు హెచ్‌ఎంకు, విద్యార్ధినికి ఉత్తమ అవార్డులు



**మేళ్లచెరువు జూన్ 11 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డికి, టెన్త్ టాపర్ విద్యార్థి షేక్ రిజ్వానాకు బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందజేశారు. మేళ్లచెరువు ఉన్నత పాఠశాలను ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేశారు. ఇదిగాక మండలంలోని రామాపురం హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను ఉత్తమ పాఠశాలగా ఎంపిక చేశారు. ప్రధానోపాధ్యాయుడు నర్సింహారెడ్డికి ఉత్తమ అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లా విద్యాధికారి అశోక్‌తోపాలు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ హెచ్ జి, సిఐజి గ్రూపులో ఏర్పాటుకు సర్వే



**నేరేడుచర్ల జూన్ 11 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో 10 రోజు బుధవారం 11వ వార్డులో నిరుపేద సమ భావన సంఘాలు, వీధి వ్యాపారుల సిఐజి గ్రూపుల ఏర్పాటు పై సర్వే నిర్వహించారు, తడి చెత్త – పొడి చెత్త వేరు చేయు విధానం. ఎరువు తయారీ విధానంపై ర్యాలీ తీసి వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు మురుగు కాల్వలు పూడికలు తీసి, దోమలు వృద్ధి చెందకుండా మలాథియాన్ స్ప్రేయింగ్ చేయించారు, వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేసే నీటిని క్లోరిన్ పరీక్షలు చేశారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి , కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో శానిటేషన్ పనులు

*ఆలేరు జూన్ 11 ప్రభాతవార్త*



ఆలేరు మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సానిటేషన్ పనులు పూర్తి చేసినట్లు మండల పంచాయతీ అధికారి అనురాధ దేవి తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ఆలేరు మండలంలోని 29 అంగన్వాడీ కేంద్రాలు, 19 ప్రాథమిక పాఠశాలలు, 1 ప్రాథమికోన్నత పాఠశాల, 6 ఉన్నత ఉన్నత పాఠశాలలు నేడు పున: ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లతో తరగతి గదులు, పాఠశాల పరిసరాలు, నీటి ట్యాంకులు ,టాయిలెట్స్ శుభ్రం చేయించడం జరిగిందని తెలిపారు

## ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ పనులు



*తుర్కపల్లి, జూన్ 11 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలంలో ఉన్న 38 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గ్రామపంచాయతీ సిబ్బందితో శానిటేషన్ పనులు నిర్వహించినట్లు ఇన్చార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 45 రోజుల నుండి పాఠశాలలు సెలవు దినాలు ఉండడంతో నేడు పున:ప్రారంభం సందర్భంగా గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ తో తరగతి గదులు, పాఠశాల పరిసరాలు, నీటి ట్యాంకులు ,టాయిలెట్స్ శుభ్రం చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శైలజ. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

## క్రూర మృగం దాడిలో మరణించిన లేగ దూడ

### ఈ సంఘటనతో భయాందోళనలో గ్రామస్తులు

*యాదగిరిగుట్ట జూన్ 11 ప్రభాతవార్త:*



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో పుచ్చుల లక్ష్మీ నారాయణ అనే రైతుకు చెందిన లాగే దూడ క్రూర మృగం దాడిలో చనిపోయింది.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం పుచ్చుల లక్ష్మీ నారాయణ అనే రైతు బుధవారం తెల్లవారుజామున 6 గంటల ప్రాంతంలో పాల కోసం తన వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నా లాగా దూడను చూసి భయాందోళనకు గురి అయిన రైతు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి పోలీసులు . ఫారెస్ట్ అధికారులకు చేరుకొని చనిపోయిన లాగ దూడపై దాడి చేసిన క్రూర మృగం అడుగులను పరిశీలించారు అడుగుల గుర్తులను బట్టి ఆ జంతు హై నా ఐ ఉండొచ్చని భావిస్తున్న ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలంలో సీసీ కెమెరాలు బిగించి పరిశీలిస్తున్నట్లుగా తెలిపారు.గ్రామస్తులు తెలుపుతున్న వివరాల ప్రకారం ఈ సంఘటన జరిగిన స్థలంలో వారం రోజుల క్రితం ఒక మేకను కూడా ఇదే తరహాలో చనిపోయి ఉందని రైతులు ఆ మేకను కుక్కల దాడిలో చనిపోయి ఉంటుంది అని అనుకున్నామని తెలిపారు.రెండు రోజుల క్రితం అదే గ్రామంలో రైతు ఒరుగంటి దశరథ బావి దగ్గర లాగ దూడ ఇదే తరహాలో మరణించి ఉంది అని తెలిపారు ఆ రైతు కూడా కుక్కల దాడిలో చనిపోయి ఉంటుందని భావించడంతో ఎవరికి చెప్పలేదని తెలిపారు.ఈ సంఘటన విన్న గ్రామ ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు త్వరగా ఆ జంతువును గుర్తించి పట్టుకోవాలని ఫారెస్ట్ అధికారులను కోరుతున్నారు.ఫారెస్ట్ అధికారులు రైతులతో జంతువు ఏది అనేది తెలిసే వరకు రైతులు వ్యవసాయ బావుల దగ్గరికి ఒంటరిగా వెళ్లకూడదని తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే ఇద్దరూ లేదు ముగ్గురు వ్యక్తులు కలిసి వెళ్లాలని రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించినట్లుగా తెలిపారు.. ఎఫ్. ఆర్. ఓ. నజియా. ఎఫ్.ఎస్.ఓ. పార్వతీదేవి. ఎఫ్. డి. ఓ. కళ్యాణి. పురుషోత్తం. వాచర్స్ గణేష్ .దిలీప్ లు. ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు..

## సాగునీటి యజమాన్య పద్ధతులను పాటించాలి



*తుర్కపల్లి, జూన్ 11 ప్రభాతవార్త*

సాగునీటి యజమాన్య పద్ధతులను పాటించి రైతులు అధిక దిగుబడులు పొందాలని ఏవో శ్రీ ఉమా అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియాను తగినంత వాడుకోవాలని, పంట మార్పిడి చేసుకోవాలని ,రసీదులను భద్రపరుచుకోవాలని ,చెట్లను పెంచుకొని పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి రామారావు, శాస్త్రవేత్తలు చైతన్య, రమ్య ,ఏఈవో జెస్సి, రైతులు సత్తయ్య, శ్రీనివాసులు, రాజాలు, జంగయ్య, లక్ష్మయ్య, పాల్గొన్నారు

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



*తుర్కపల్లి, జూన్ 11 ప్రభాతవార్త*

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆలేరు ఏ డి ఏ పద్మావతి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు మాదాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన విక్రయ కేంద్రాలను, డీలర్ కేంద్రాలను తనిఖీ చేశారు. విక్రయ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీ ఉమా, మోత్కూర్ ఏఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు

## సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి, జూన్ 11 ప్రభాతవార్త*



భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ దేశ్యా నాయక్ అన్నారు. బుధవారం దత్తాయి పల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో భూ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూ సమస్యలు ఉన్న రైతులు ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ లు జహంగీర్, రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్ సాలెం, ఎంపీఎస్ఓ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు పుండరీకం, రమేష్, కరుణాకర్, స్వరూప, సర్వే శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్లు చరణ్ సింగ్, తేజస్విని, రైతులు పాల్గొన్నారు

## బహదూర్ పేట ప్రత్యేక వార్డు కేటాయించాలి

*ఆలేరు జూన్ 11 ప్రభాతవార్త*



ఆలేరు మున్సిపల్ 6 వ వార్డు ను న్యూ శాంతి నగర్, క్రాంతి నగర్, వడ్డెర బస్తి, కాకుండా బహదూర్ పేటను ప్రత్యేక వార్డ్ గా కేటాయించాలని కోరుతూ బుధవారం బిఆర్ఎస్ నాయకులు ఆలేరు కమిషనర్ బి శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.వార్డు లో ఇతర కాలనీల కలపడం వలన అభివృద్ధికి పరిపాలన సౌలభ్యం కు ఇబ్బందులు జరుగుతాయని వార్డు విభజనలో భాగంగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ రాయపురం నరసింహులు, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ కుందే సంపత్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ కూళ్ల సిద్దులు, యూత్ అధ్యక్షులు పల్లె మహేష్, నాయకులు దొంతుల ఎల్లేష్, రాయపురం శేఖర్, సంగి నాగరాజు, వట్టిపల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వే



*తుర్కపల్లి ,జూన్ 11 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గజిటెడ్ అధికారులతో రెండవ రోజు బుధవారం ఇందిరమ్మ ఇండ్ల రీ సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామంలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను అన్నిటిని పారదర్శకంగా గెజిటెడ్ అధికారులు రీ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి. దేశ్యా నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, భువనగిరి ఎంపీఓ దినకర్ ,గుండాల ఎంపిఓ సలీం, రాజాపేట ఎంపీఓ ఆవుల కిషన్ , మోత్కూర్ ఎంపీఓ జనార్దన్ రెడ్డి, అడ్డగూడూరు ఎంపీఓ హేమలత, ఆలేరు ఎంపీఓ. అనురాధ, మోట కొండూరు ఎంపీఓ చంద్రశేఖర్, బొమ్మలరామారం సూపరిండెంట్ జ్ఞాన ప్రకాశ్ రెడ్డి, ఆత్మకూర్ సూపరిండెంట్ లోకేశ్వర్ రెడ్డి, బీబీనగర్ సూపరిండెంట్ హరి శివకుమార్,పంచాయతీ కార్యదర్శులు శైలజ, రమాదేవి, అనురాధ, సుప్రజ, స్వరూప, రోజా జ్యోతి, సాయి ,నవీన్, వెంకటేష్ ,మణి ప్రసాద్, బాలరాజు, సందీప్ రెడ్డి, రామ్ చందర్ చంద్రమౌళి, నరసింహ, రామ్ నాయక్, అరుణ్, కారోబార్ పలుగుల ప్రశాంతి పాల్గొన్నారు

## పప్పు జాతి పశుగ్రాసాల పెంపకంపై అవగాహన

*రాజాపేట, జూన్ 11 ప్రభాతవార్త*



రాజాపేట మండల పశువైద్య శాల ఆధ్వర్యంలో బుధవారం పారుపల్లి గ్రామంలో పప్పు జాతి పశుగ్రాసాల పెంపకం గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో పప్పు జాతి పశుగ్రాసాలు రకాలు, మేలైన విత్తనాలు వాటిని ఏ విధంగా సాగు చేయాలనే విశాలపై అవగాహన కల్పించారు. పశువులకు, జీవాలకు వాటిని ఏ విధంగా పచ్చిమేత రూపంలో గానీ ఎండు మేత రూపంలో గానీ ఏ విధంగా వాడుకోవాలి, దాణా ఖర్చు ఏ విధంగా తగ్గించుకోవాలి, గడ్డి కత్తిరించే యంత్రాల( చాప్ కట్టర్) వినియోగం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం చంద్రారెడ్డి, డాక్టర్ కే భాస్కర్ రఘునాథపూర్ పశువైద్యాధికారి పాల్గొన్నారు.

## రైతుల నుండి అధిక సంఖ్యలో దరఖాస్తులు

*రాజాపేట, జూన్ 11 ప్రభాతవార్త*



భూభారతి రెవెన్యూ సదస్సులు బుధవారం మండలంలోని నమిల, బేగంపేట గ్రామాలలో జరిగాయి. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు అందజేసి రసీదులు పొందారు. నమిల గ్రామంలో తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత బృందం పాల్గొనగా బేగంపేటలో నాయబ్ తహసిల్దార్ షేరి వెంకటేశ్వర్ రెడ్డి బృందం భూభారతి దరఖాస్తులు స్వీకరించారు. ఏ ఆర్ ఐ నర్సింలు, జూనియర్ అసిస్టెంట్ లు రాజశేఖర్, ఆనంద్ కుమార్, సురేఖ, రికార్డు అసిస్టెంట్ కే. శీను, బీ. లక్ష్మి , భూభారతి ఆపరేటర్ కే. చంద్రశేఖర్ , ఔట్సోర్సింగ్ శ్రీనివాసు, నాయబ్ తాసిల్దార్ బృందంలో ఎ మ్యారై సీనియర్ అసిస్టెంట్ ఎస్సి రమేష్, ఎం. పి. ఎస్. ఓ. ఈ. శ్రీకాంత్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వి ఉపేంద్ర, రికార్డ్ అసిస్టెంట్ ఏ. రవీందర్, రికార్డ్ అసిస్టెంట్ కే. సరస్వతి, టైపిస్ట్, తదితరులున్నారు.

# రెవిన్యూ సదస్సులను పరిశీలించిన అదనపు కలెక్టర్

. తిరుమలగిరి జూన్ 11 ప్రభాతవార్త

( తిరుమలగిరి మండలంలోని తొండ రెవెన్యూ గ్రామ పరిధిలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సును సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ఆకస్మికంగా సందర్శించినారు. రెవెన్యూ సదస్సు నందు రైతులు పెండింగ్ భూ సమస్యలపై తగిన ఆధారాలతో ప్రభుత్వం నిర్దేశించిన నమూనా లో దరఖాస్తులు సమర్పించి సహకరించాలని కోరినారు. రైతులు సమర్పించిన దరఖాస్తులపై పూర్తిస్థాయి విచారణ జరిగిన అనంతరం రెవెన్యూ సిబ్బంది తగు చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. అనంతరం తొండ గ్రామంలోని రేషన్ షాపులను మరియు అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేసినారు. ఈనెల 30వ తేదీ వరకు రేషన్ షాపుల యందు సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం అమ్ముకుంటున్నట్లు తెలిస్తే అట్టి లబ్ధిదారుల యొక్క రేషన్ కార్డు రద్దు చేయబడుతుందని ఆయన చెప్పారు . ఈ కార్యక్రమంలో



తహసిల్దార్ బి హరి ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ జాన్ మహమ్మద్, ఆర్ఐలు జార్జి రెడ్డి, సుజిత్ రెడ్డి మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనమే పంట దిగుబడికి కీలకం

మద్దిరాల/ జూన్ 11:ప్రభాత వార్త:



నాణ్యమైన విత్తనమే పంట దిగుబడికి కీలకమని జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు గోరంట్ల రైతు వేదికలో వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా నూతన వ్యవసాయ పద్ధతులపై దృష్టి సాధించాలని,రైతులు శాస్త్రీయంగా వ్యవసాయం చేస్తే ఆదాయాలు పెరుగుతాయని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చౌహాన్, కే . వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ తో కలసి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు రాపిడ్ మినీ సాయిల్ టెస్టు కిట్ ద్వారా మట్టిని పరీక్షి ంచి రైతులకు పోషక లభ్యతను వివరించారు,శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని సూచించారు. రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో సుస్థిరమైన పద్ధతులు శాస్త్రీయతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యం, వనరుల నిర్వహణను మెరుగుపరచడంపై రైతులు దృష్టి సారించాలన్నారు. రసాయన ఎరువుల పై ఖర్చు తగ్గించి, సేంద్రియ వ్యవసాయం వైపుకు రైతులు మళ్ళాలని అన్నారు. వరికి ప్రత్యామ్నాయ పంటలపై వరిలో చీడపీడల యాజమాన్యంపై శిక్షణ కావాలి అని రైతులు కోరారు. పంట మార్పిడి అవశ్యకత, వేసవి దుక్కులు వల్ల కలిగే లాభాలు, సమగ్ర వ్యవసాయ విధానాల ద్వారా అధిక దిగుబడి పొందవచ్చని తెలిపారు. కే.వి.కే నందు లభించే వివిధ కూరగాయల పండ్ల మొక్కల గురించి వివరించారు. వివిధ రకాల జీవన ఎరువుల వాడటం వలన ఉపయోగం వాడకంలో రైతులకు కలిగే లాభాలను తెలిపారు. ఎరువుల సమతుల్య వాడకం చెరువు మట్టి తోలడం వలన ఉపయోగాలు పచ్చిరొట్టల పంట ఆవశ్యకత తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వివిధ పంటలలో విత్తనోత్పత్తి లో తీసుకోవాల్సి న జాగ్రత్తలు పంటల సాగులో ప్రధానంగా వరి పత్తి ఇతర పంటల విత్తన ఎంపిక లో మెళకువలు కొనుగోలు సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు వివరించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతి ద్వారా రైతుల పెట్టుబడి తగ్గించి దిగుబడి పొందవచ్చుని దాని వల్ల అధిక లాభాలు కలుగుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం కంప సాగర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్, ఏ . డి.ఎ. లి. రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారినీ అనిషా రోహి, వ్యవసాయ విస్తరణ అధికారులు కే.మనోహర్, అనూష, ఇఫ్కో మార్కెటింగ్ ఆఫీసర్ శరత్, రైతులు సోమయ్య, అంజయ్య , వెంకన్న,నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ సంజీవ్ కుమార్

తిరుమలగిరి జూన్ 11 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని అనంతరం మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న సంజీవ్ కుమార్ కు బుధవారం నాడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యా రంగంలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ అవార్డుతో నాపై ఇంకా ఎంతో బాధ్యత పెరిగిందని ఆయన తెలిపారు పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకుంటానని విద్యారంగంలో మునుముందు జిల్లా స్థాయిలో వచ్చే విధంగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు యూనిఫార్మ్స్ సిద్ధం

సూర్యాపేట టౌన్, జూన్,11, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తి పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యను అభ్యసించు విద్యార్థిని విద్యార్థులకు యూనిఫాంసు కుట్టే బాధ్యతను మహిళా పొదుపు సంఘాల వారికి అప్ప చెప్పి స్కూల్ యూనిఫార్మ్స్ కుట్టించుట జరిగింది అని మున్సి పల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు, పట్టణం పరిధిలోని 43 ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన 3633 జతల యూనిఫాంసును స్కూలు ప్రారంభానికి ముందే కుట్టి పాఠశాలల ప్రధానోపాధ్యాలకు బుధవారం రోజున పంపిణి చేయుట జరిగింది, ఇట్టి కార్యక్రమంలో మున్సి పల్ డి.ఈ సత్యారావు మాజీ మున్సి పల్ కౌన్సి లర్ గండూరి రమేష్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్,యండి.గౌసుద్దీన్ ,మెప్మా టీఎంసీ శ్వేత, మెప్మా సిబ్బంది,స్కూల్ హెడ్ మాస్టర్లు మరియు యూనిఫార్మ్స్ కుట్టినటువంటి మహిళా పొదుపు సంఘాల సభ్యులు ఎం చిట్టెమ్మ మరియు వారి సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది



## సూర్యాపేట వార్త

# రాములు కుటుంబానికి ఆర్థిక సాయం.

తిరుమలగిరి జూన్ 11 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామం లో గత వారం రోజుల క్రితంఎల్లలంల రాములు అనారోగ్య కారణాల వలన మరణించారు ఆ విషయం తెలుసుకొని కుంభం సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు,ఆ కుటుంబాన్ని పరామర్శించి5000వెల రూపాయలు తోపాటు 50కేజీల బియ్యం నీ వారి కుటుంబం సభ్యులు అందజేశారు ఈ కార్యక్రమంలో లోకాంగ్రెస్ నాయకులు చిలుకల శ్రీశైలం యాదవ్ఎల్లముల, అశోక్ యాదవ్ మాజీ వర్డ్ మెంబర్, ఎల్లముల సోమయ్య ముత్తయ్యయాదవ్ ఎల్లముల మల్లేష్ యాదవ్దయ యాదవ్యాకన్నా యాదవ్లింగయ్య యాదవ్సమ్మయ్య యాదవ్బొడ్డు సంతోష్ యాదవ్బొడ్డు రాగచ్యిలుకల యాకన్నా మొగిలి యాదస్యారయ్య ఎల్లముదుపటి శంకరఖ్యపూరి ఆవిలగ్యౌస్వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సహాయనిధి చెక్కులు పంపిణీ.

తిరుమలగిరి జూన్ 11 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలోనీ తాతరబోయిన యాదగిరి అత్తమ్మ జక్కుల సోమలింగమ్మ బండ్లపల్లి వాసులకు ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , సహాయ నిధి నుండి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సహకారం తో 32,000 ముప్పై వెల రూపాయల చెక్ ను అందజేశారు మరియు వెలిశాల గ్రామానికి చెందిన జైలు పోతుల సంపత్ కు 60 వేల రూపాయల చెక్కులను తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో అందచేశారు ఈ కార్యక్రమం లో చిలుకల శ్రీశైలం ఆకుల రమేష్ గౌడ్ ఎల్లంల మల్లయ్య ఎల్లంల అశోక్ సట్టు శంకర్ ఎల్లంల మల్లేష్ ఎల్లంల దయాకర్ తాదరబోయిన గట్టయ్య దేవర వెంకన్న జక్కుల కళింగం మరియుకుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# దుకాణాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్

తిరుమలగిరి జూన్ 11 ప్రభాతవార్త.



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నందపురం గ్రామం లోని చౌక దుకాణం ను తహసీల్దార్ భాశెట్టి హరిప్రసాద్ తనిఖీ చేశారు జూన్, జులై,, ఆగష్టు నెలలకు సంబంధించిన బియ్యము పంపిణి చేస్తున్నామని, ఈ నెల 30,వ తేదీ వరకు పంపిణి చేస్తామని ఆయన తెలిపినారు. మరియు తాటిపాముల, వెలిశాల లో రెవిన్యూ ఇన్స్పెక్టరు లు జార్జి రెడ్డి సుజితు రెడ్డి తనిఖీ చేశారు.

## జాతీయస్థాయిలో సత్తా చాటిన సాయి ఠాకూర్

మిర్యాలగూడ. జూన్ 11 ప్రభాతవార్త:

మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు బాణావత్ స్కైలాబ్ కుమారుడు సాయి ఠాకూర్ ఇటీవల ప్రకటించిన ఐఐటి ఫలితాల్లో ఓపెన్ క్యాటగిరి లో ఆల్ ఇండియా 29 ర్యాంకు సాధించారు. బుధవారం వారి ఇంటికి వెళ్లి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు వెళ్లి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఐటి ర్యాం కర్ సాయి ఠాకూర్ తల్లిదండ్రుల ప్రోత్సా హంతో ప్రత్యేకమైన ప్రణాళికతో కృషి పట్టుదలతో జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించడం అభినందనీయం అన్నారు. సాయి ఠాకూర్ సాధించిన మిర్యాలగూడకు గర్వకారణమ న్నారు. ఆయన భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని అందుకు ప్రభుత్వ పరంగా వ్యక్తిగతంగా తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. వారి



వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణ కాంత్ నాయక్. మాజీ కౌన్సిలర్ రవి నాయక్. ప్రధానోపాధ్యాయులు భీమ్లా నాయక్. యూత్ నాయకులు రవి నాయక్. కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పెక్సీకి పాలాభిషేకం చేసిన మహిళలు

మిర్యాలగూడ జూన్ 11 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని 35 వ వార్డులో బుధవారం మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీఎల్ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వార్డులో గల ప్రధాన మురుగు కాలువ ఏళ్ల తరబడి పూడికతీత కు నోచుకోక దుర్వాసనతో ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతుండగా.. స్పందించిన ఎమ్మెల్యే బీఎల్ఆర్ నూతనంగా కాలువను పూడిక తీయించి సమస్య పరిష్కరించారు. దీంతో వార్డు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అలాగే ఎమ్మెల్యే బీఎల్ఆర్, మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ నీటి సంఘం చైర్మన్ కాసర్ల నర్సిరెడ్డి ఆకస్మిక మృతి

చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, లక్కారం గ్రామ నీటి సంఘం మాజీ చైర్మన్, డిసిసి ప్రధాన కార్యదర్శి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తండ్రి కాసర్ల నర్సిరెడ్డి (65) ఆరోగ్యంతో నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్ తో మంగళవారం రాత్రి మరణించారు. రైతుల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ అందరితో కలుపుగోలుగా ఉండే



కాసర్ల నర్సిరెడ్డి ఆకస్మికంగా మరణించడం పట్ల చౌటుప్పల్ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకులు ఇంద్రసేన రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సర్పంచ్ లు పబ్బు రాజు గౌడ్, పాశం సంజయ్ బాబు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ సైదులు గౌడ్ తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి నాయకులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలిపారు. ఆయన కుటుంబానికి తమ సానుభూతిని ప్రకటించారు.

## ఎమ్మెల్యే మందుల సామేల్ అసత్య ఆరోపణలు మానుకోవాలి

.నాగారం జూన్ 11 ప్రభాతవార్త

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ పై వాట్సాప్ గ్రూపులో వైరల్ చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పానుగంటి నరసింహారెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యేకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక కుట్రలు పన్ని వీడియోలు ఎడిట్ చేసి ఎమ్మెల్యేను బాధనం చేయడానికి ప్రతిపక్ష పార్టీ నాయకులు కుట్రలు పండుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక శాసనసభ్యులు ముమ్మాటికి ప్రజాదరణ పొందిన నాయకుడని అన్నారు. ప్రతిపక్ష నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోకపోతే ప్రజలు వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త



మండలంలోని దండు మల్కాపురం గ్రామానికి చెందిన సోమ బుచ్చి రెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో వైద్య సహాయం కోసం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను బుధవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజు గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ, అన్నదానం

చౌటుప్పల్, జూన్ 11 ప్రభాతవార్త



మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు, మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు బత్తుల విప్లవ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను బుధవారం పార్టీ శ్రేణులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు విప్లవ కుమార్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సిపిఎం మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, దండ అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప రాజు, బోయ దేవేందర్, సుర్వి నరసింహ, రాచకొండ భార్గవ్, పబ్బు శ్రీకాంత్, తొర్పునూరి రవి, వీరమల్ల సత్తయ్య, మలిగే మల్లేశం, ఆవుల యేసు, ఎరసాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## సమస్యల శాశ్వత పరిష్కారమే భూభారతి చట్టం

మిర్యాలగూడ. జూన్ 11 ప్రభాతవార్త



: రైతులు తమ భూములపై హక్కుల్ని కోల్పోకుండా చట్టపరంగా వారికి భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. భూభారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో బుధవారం దామచర్ల మండలం దిలావ ర్ పురం గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రూపొందించిన భూభారతి చట్టం రైతులకు వరం లాంటిద న్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న ధరణి పోర్టల్ ద్వారా భూ సమస్యలు జఠి లమయ్యాయని, దీంతో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు . తెలంగాణ ప్రభుత్వం వీటి పరిష్కారానికి ఎంతో అధ్యయనం చేసి రూపొందించిన భూభారతి చట్టంలో అధికారాల వికేంద్రీకరణ, ట్రిబ్యూనల్స్ ఏర్పాటు తదితర సౌకర్యాలు కల్పన ద్వారా రైతుల భూ సమస్యలు సులభతరంలో పరిష్కారం అవుతాయన్నారు. చట్టంలోని పలు సెక్షన్లు, వాటి వివరాలను, కలిగే ప్రయోజనాలను వివరించారు. రెవిన్యూ సదస్సులలో ప్రజాస్పందన విశేషంగా ఉందన్నారు. ఆగస్టు నాటికి పూర్తిస్థాయిలో భూ సమస్యల పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జవహర్లాల్. ఆర్ ఐ సురేందర్ సింగ్. మాజీ ఎంపీటీసీ బెజ్జం సాయి, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కొండేటి మల్లయ్యను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మాడుగులపల్లి, జూన్ 11ప్రభాత వార్త

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, నియమించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుల ఎంపికలో, మండలానికి చెందిన, కొండేటి మల్లయ్య ను ఎంపిక చేయడం తో, మండల కాంగ్రెస్ నాయకులు కొండేటి శంకర్, కాటేపల్లి వెంకన్న, పగిలి వెంకటేశ్వర్లు, చెన్నయ్య, లక్ష్మయ్య తదితరులు అభినందనలు తెలిపారు. పార్టీలో ఎన్నో సంవత్సరాలు గా,పార్టీ కోసం పనిచేస్తున్న వారికి గుర్తింపు నివ్వడం సంతోషకరమని, పార్టీ అభివృద్ధి కోసం మరింత ప్రోత్సాహం తో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎమ్మెల్యే గా గెలవాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షి ంచారు.



## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

సూర్యాపేట టౌన్, జూన్ 11, ప్రభాతవార్త:

పట్టణంలోని వైట్ హౌస్ లో ఆత్మకూర్ (ఎస్) మండలంలోని నశింపేట గ్రామానికి చెందిన 20 మంది యువకులు నసీంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ఎల్లయ్య గారి ఆధ్వర్యంలో ..వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమ లు చేస్తూ వస్తుందని, ఇది చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకు లు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ



సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందిరా సౌర గిరిజన వికాస పథకం అమలు చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




అటవీ హక్కుల ద్వారా పట్టా పొందిన గిరిజన లబ్దిదారులకు సోలార్ ప్లాంట్స్ తో సాగునీరు అందించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వారు "ఇందిరా సౌర గిరిజన వికాసం పథకము"ను ప్రవేశ పెట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. కె.శంకర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆధ్వర్యములో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇట్టి పథకాన్ని సత్వరమే అమలు కొరకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మఠంపల్లి, పాలకీడు, చింతలపాలెం మండలాలలో అటవీ భూములు పొందిన గిరిజన రైతులు ఉన్నారని సోలార్ విద్యుత్ పై రైతులకు అవగాహనపరిచి ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అటవీ శాఖ అధికారి సతీష్ కుమార్, జిల్లా భూ గర్భ జల శాఖ అధికారి బాలు నాయక్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా రవాణా శాఖ అధికారి, జిల్లా హార్టికల్చర్ !! సెరికాల్చర్ శాఖ అధికారి నాగయ్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మఠంపల్లి, పాలకీడు, చింతలపాలెం మండలాల ఎంపీడీవో లు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు విద్యార్థులపై ఉంది

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఆకాశమే హద్దుగా విద్యార్థులు అవకాశాల కోసం ప్రయత్నించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో బడిబాట కార్యక్రమం పై సమీక్ష, 10వ తరగతిలో అత్యంత ప్రతిభ చూపెట్టిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఎఫ్ ఎల్ ఎం అలాగే ఎల్ ఐ పి లలో ప్రతి విద్యార్థి ముందుండేలా చూడాలని ఇప్పటికే ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారుజిల్లాలో విద్యాశాఖను బలోపేతం చేసేందుకు మొదటి నుంచి ప్రయత్నిస్తున్నానని ఏ సమస్య ఉన్నా పరిష్కరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. జిల్లాలో మంచి ప్రతిభ చాటుకున్న మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 1,00,000 రూపాయలు, 90,000 రూపాయలు, 80,000 రూపాయలు అలాగే మండల పరిషత్ పాఠశాలకు 90,000 రూపాయలు,80,000 రూపాయలు,70,000 రూపాయల నిధులు మంజూరు చేస్తానని ఇట్టి నిధులను విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉపయోగించాలని సూచించారు. జిల్లాలో పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మొదటి ర్యాంకు సాధించిన టి జిఎంఎస్ కి ఇమాంపేట కి చెందిన ఎం రుతిక రెడ్డి 15, 000,ఎం జె పి టి బి సి డబ్ల్యూ ఆర్ ఎస్ మద్దిరాల కు చెందిన సిహెచ్ స్నేహిత 12 వేల రూపాయలు, అలాగే తృతీయ ర్యాంకు సాధించిన టి జి ఎం ఎస్ ఇమాంపేటకు చెందిన సిహెచ్ ఈశ్వర్ కు 10,000 రూపాయలు నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రం షీల్డ్, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్




కలాం వింగ్స్ ఆఫ్ ఫైర్ అనే పుస్తకం విద్యార్థులకు బహుమతిగా ఇచ్చారు. పాఠశాలలు పున ప్రారంభం అవుతున్న సందర్భంగా పరిసరాలన్నీ పరిశుభ్రం చేయాలని వంట సామాగ్రి సరుకులు బియ్యం నాణ్యమైన నాణ్యం ఉపయోగించాలని సూచించారు బియ్యంలో పోర్ట్ ఫైడ్ గుళికలు ఉంటాయని అవి పోషకాహారం సంబంధించినవి అయినందున వాటిని బియ్యంతోనే కలిపి అన్నం వడ్డించాలని సూచించారు. వచ్చే సంవత్సరం నాటికి పదో తరగతి ఫలితాల్లో జిల్లా టాప్ ఐదు ర్యాంకులోపే ఉండాలని ఉపాధ్యాయుల ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, సంక్షేమ అధికారి నర్సింహారావు, కోఆర్డినేటర్లు జనార్దన్, శ్రవణ్ కుమార్, రాంబాబు, డిసిఓలు, ఆర్ సి ఓ లు, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్యా ద్వార సమగ్ర అభివృద్ధి

సూర్యాపేట టౌన్, జూన్ 11, ప్రభాతవార్త:



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో బుధవారం సూర్యాపేట అర్బన్ ఏరియా హాస్పిటల్ సెక్టర్ లోని 40వ వార్డు జికే క్వార్టర్స్ నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ పిల్లలను ఈ విద్యా సంవత్సరం నూతనంగా ఆహ్వానిస్తూ ఎ ఎల్ ఎమ్ ఎస్ సి కమిటీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు పూర్వ ప్రాథమిక విద్య గురించి వివరిస్తూ పిల్లలు ఆడుతూ పాడుతూ నేర్చుకోవడం వల్ల వారి యొక్క సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా అంగన్వాడికి అందించిన మెటీరియల్ పుస్తకాలు టైం టేబుల్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సూపర్వైజర్ ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్ కవిత, ఆయా ఎస్కే వహీదా, ఆశా వర్కర్ సీత, ఆర్పి మీరా బి ఏ ఎల్ ఎమ్ ఎస్ సి కమిటీ మెంబర్స్, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు




నూతనకల్, జూన్ 11.. ప్రభాత వార్త...

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని విత్తనాలు ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి ఎరువుల నిలువలను పరిశీలించారు. విత్తన దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఏడిఏ రమేష్ ఏవో మురళి బాబు ఉన్నారు

## దళిత ఎమ్మెల్యే పై ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు

తిరుమలగిరి జూన్ 11 ప్రభాతవార్త.



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు దళితుడు ను చూసి ఓర్వలేకే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ తిరుమలగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్, గుండెపూరి మాజీ ఎంపిటిసి ధరావత్ జుమ్మిలాల్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో పత్రిక ప్రకటనలో వారు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో నిత్యం ప్రజా సమస్యల కొరకు, తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ఎమ్మెల్యే మందుల సామేలును బ్లాక్ మెయిల్ చేయాలని కొంతమంది కుట్రలు కొనసాగిస్తూ అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక ఎడిటింగ్ వీడియో మార్పింగ్ చేసి, ప్రజాదరణ చూరాగొంటున్నా ప్రజా అభిమాని, మచ్చలేని మహా నాయకుని పై కుట్ర బుద్ధితో ప్రజలలో అభాస పాలు చేయాలనే వక్ర బుద్ధితో దొంగ వీడియోలు సృష్టించారని తెలిపారు.

# అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### సూపర్వైజర్ వాణి

మిర్యాలగూడ, జూన్ 11 ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల్లో అందించే ప్రతి సేవను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ అర్బన్సూపర్వైజర్ వాణి అన్నారు. సమగ్ర శిశు మహిళా అభివృద్ధి సంస్థ(ఐసిడిఎస్) అధ్వర్యంలో ఈనెల 10 నుండి 17 వరకునిర్వహించే అమ్మమాట అంగన్వాడీ బాట అనే కార్యక్రమాన్ని బుధవారం మిర్యాలగూడ మండలం గోగువారిగూడెం అంగన్వాడీ కేంద్రాల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత అదేశాల మేరకుచిన్నారులందరూ చేరేలా రూపొందించిన కార్యక్రమంలో ర్యాలీలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 03 వయసున్న వారిని అంగన్వాడీ కేంద్రాల్లో చేరేలా ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం చిన్నారులకు పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన అహారాన్ని అందించాలన్నారు. చిన్నారుల మేధో మానసిక వికాసం అభివృద్ధి చెందే 05 సంవత్సరాల వయసులో వారిపై ఎలాంటి మానసికవత్తిడి పడకుండా అవసరమైన పౌష్టికాహారాన్ని అందించి ఆటపాటలతో విద్యాబోధన చేసి మానసిక వికాసానికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జంగా మల్లేశ్వరమ్మ, బి.ఝాన్సీ రాణి, అశావర్కర్ దైద శకుంతల, ఎస్‌హెచ్‌జి మహిళలుదైద యశోద, పురం స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన కలెక్టర్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామంలో చౌక దుకాణం, అంగన్వాడి కేంద్రం, పల్లెదవా ఖానలను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలోని రైతు వేదికలో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్నారు.ముందుగా గ్రామంలోని 24వ నెంబర్ చౌకధుకాన్ని కలెక్టర్ పరిశీలించారు. సన్న బియ్యం పంపిణీ వివరాలను డీలర్ గొర్ల గన్నారెడ్డి నీ అడిగి తెలుసుకున్నారు. షాపులో మొత్తం 735 రేషన్ కార్డులు ఉన్నాయని డీలర్ కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న 610 రేషన్ దుకాణాలకు 17,577 ల సన్న బియ్యం పంపిణీ కొరకు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కేసారం గ్రామంలోని రైతు వేదికలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో రైతుల కొరకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ దరఖాస్తుల స్వీకరణ కేంద్రం కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టంలో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూ సంబంధించి భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సంస్థలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 20వ తేదీ వరకు కొనసాగే ఈ రెవెన్యూ సదస్సులలో రైతులు పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ భూభారతిలో అధికారులే రెవెన్యూ గ్రామాలకు వెళ్లి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని ,సమస్యలు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ఏ సమస్య వచ్చినా జిల్లా కలెక్టర్ వద్దకు వచ్చేవారిని ఈ కొత్త చట్టంలో తాసిల్దార్ వద్దనే ఎన్నో సమస్యలు పరిష్కరించే విధంగా చట్టం రూపొందించబడిందని కలెక్టర్ పేర్కొన్నారు. మీ సమస్యపై దరఖాస్తు ఇచ్చేటప్పుడు దాని సంబంధించిన పూర్తి వివరాలను కూడా సమర్పించాలని కలెక్టర్ కోరారు. దరఖాస్తు ఇచ్చిన తర్వాత జరురుగా రసీదును తీసుకొని వెళ్లాలని రైతులకు కలెక్టర్ సూచించారు. రైతు సమస్యలపై విచారణ కొరకు గ్రామాలకు వచ్చిన రెవెన్యూ అధికారులను రైతులు పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఉన్న భూమి పూర్తి వివరాలు పుస్తకాలలో ఉండేటట్లుగా భూభారతి తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం రైతు సదస్సుకు వచ్చిన ఉప్పుల లింగయ్య సమస్యను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు . రైతు వేదికకు పక్కనే ఉన్న కేసారం సెకండ్ కాలనీ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణుల సంఖ్య, బాలింతల సంఖ్య, పిల్లల వివరాలను అంగన్వాడి టీచర్ చింత సుధాదేవిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు వ్యాక్సినేషన్ వేస్తున్నారా లేదా అంగన్వాడి టీచర్ను అడిగారు, అంగన్వాడీ కేంద్రాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలని మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలకు విద్యను అందించాలన్నారు, అనంతరం పల్లె దవాఖాన ను కలెక్టర్ తేజస్ ఆకస్మికంగా సందర్శించారు. మందుల రిజిస్టర్లు, హాజరు పట్టికను కలెక్టర్ పరిశీలించారు. గర్భిణీల వివరాలు ఏయన్సి రిజిస్టర్లలో నమోదు చేశారా లేదా పరిశీలించారు. సకాలంలో మందులు , గర్భిణీలకు ఐరన్ టాబ్లెట్స్ వారు తీసుకోవలసిన ఆహార విషయాలను ,గర్భిణీలకు వివరించాలన్నారు. పల్లె దవాఖానాలోని సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. వైద్యసిబ్బంది ప్రజలకు సేవే ధర్మంగా విధులు నిర్వహించాలన్నారు. అన్ని రకాల మందులు స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధవ్, తాసిల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ శ్రీధర్, పల్లె దవాఖాన సూపర్వైజర్ విజయలక్ష్మి , ఏఎన్ఎం ఉపేంద్ర, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## దరఖాస్తులను పరిశీలించిన అదనపు రెవిన్యూ కలెక్టర్ శ్రీనివాస్

మాడుగులపల్లి, జూన్ 11ప్రభాత వార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలం లోని, అన్ని గ్రామాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల లో భాగంగా,7 వ రోజు బుధవారం నాడు మాడుగులపల్లి రైతు వేదికలో నిర్వహించిన, రెవెన్యూ సదస్సును ఆకస్మిక తనిఖీ చేసి, రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను, రైతుల సందేహాలపై పలు సలహాలు, సూచనలు చేసిన జిల్లా అదనపు రెవిన్యూ కాలెక్టర్ జె శ్రీనివాస్.కార్యక్రమం లో, తహసీల్దార్ సురేష్, ఆర్ ఐ రేణుక, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే చేరండి

బీబీనగర్, జూన్ 11 ప్రభాతవార్త



మండలంలోని కొండమడుగు గ్రామంలో గల ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా వినూత్నంగా ర్యాలీని నిర్వహించారు. పదవ తరగతిలో 100!! విద్యార్థులు ఉత్తీర్ణ సాధించిన పాఠశాలగా, మండల టాపర్ గా నిలిచిన విద్యార్థుల ఫోటోలతో గల బ్యానర్ ను ప్రదర్శిస్తూ ఉపాధ్యాయ బృందంతో కలిసి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు గ్రామస్తుల సహకారంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైన పాఠశాలగా మండలంలో ముందు వరుసలో ఉన్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడెంలత రాజేష్ బాబు, మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, మాదిరెడ్డి శివరాం రెడ్డి, చంద్రగోని కొండల్ గౌడ్, తోట మహేష్ తదితరులు ఉన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

బీబీనగర్, జూన్ 11 ప్రభాతవార్త

:రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పి ఆర్ జి ఫంక్షన్ హాల్ లో బుధవారం కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ ధనవంతురి లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ పటిష్టం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో మండలంలో ఎంపిటీసీ, జడ్పిటిసి, సర్పంచులు, వార్డు సభ్యులు అత్యధికంగా గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అనంతరం మండల అధ్యక్ష ఎన్నికల కొరకు. 8



మంది ఆశావహుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, సురకంటి సత్తిరెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, పంజాల పెంటయ్య గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, టం టం లక్ష్మయ్య, బండారు ఆగమయ్య గౌడ్, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేయాలి

భువనగిరి రూరల్ జూన్ 11 ప్రభాతవార్త




:భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల అధ్యక్షుడు చిర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ముఖ్య కా ర్య కర్తల సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా భువనగిరి మండల కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా తోటకూరి అశోక్ యాదవ్, వెంకటేష్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్ గౌడ్, కార్యదర్శిగా జ్ఞానేశ్వర్ లను జిల్లా అధ్యక్షులు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, కన్వీనర్ వడ్డెర వెంకటేష్ నాయక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బూరి సురేష్, జిల్లా కార్యదర్శి వైజయంతి మేడం, మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్ గౌడ్,సీనియర్ నాయకులు క్యాసని శ్రీనివాస్,మట్ట ఆంజనేయులు, నల్లమస శేఖర్, బుగ్గ దేవేందర్, బూరుగు మణికంఠ, మాణిక్యం రెడ్డి ,ఉపేందర్, గణేష్ ,శ్రీకాంత్, గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు

అడ్డగూడూరు, జూన్ 12 ప్రభాత వార్త:

తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే అంటే గిట్టని కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, సోషల్ మీడియాలో దళిత ఎమ్మెల్యే పై తప్పుడు ప్రచారం చేయడం తగదన్నారు. గతంలో మాట్లాడిన వీడియోను వెలికి తీసి తను మాట్లాడకున్న మాట్లాడినట్లు మార్ఫింగ్ చేసి ఎమ్మెల్యే మందుల సామేలుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలుపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే ను మర్యాదపూర్వ కలిసి దొంగచాటుగా వీడియో తీసి దాన్ని తప్పుగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, పాశం సత్యనారాయణ, ఐటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్ , గోలి రాంరెడ్డి,దప్పు వెంకన్న, ప్రశాంత్, నిఖిల్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట.. అంగన్వాడి

బీబీనగర్, జూన్ 11 ప్రభాతవార్త:



మండలంలోని కొండమడుగు గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీని నిర్వహించారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి వచ్చే విద్యార్థులకు స్వాగతం పలికారు. తల్లిదండ్రులకు అంగన్వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ జరిగే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఏ. శోభారాణి, రహీమున్నీసా బేగం, ఎం. అనూష, యు. అమల, ఆరోగ్య సిబ్బంది విజయశ్రీ, పి. సరిత, పి. లావణ్య, బి. బాలమని ఆయాలు పద్మ, గోపమ్మ, విద్య తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చింతపల్లి,11జూన్,(ప్రభాతవార్త):

చింతపల్లి మండల కేంద్రంలో కస్తూరిబాగాంధీ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎంపిహెచ్‌డబ్ల్యు బోధనకు ఎమ్మెస్సీ నర్సింగ్ చేసినవారు లేదా,బిఎస్సీ నర్సింగ్‌లో పది సంవత్సరాలు ప్రాక్టికల్‌గా లేదా టీచింగ్‌లోగాని అనుభవజ్ఞులైనవారు అర్హులని తెలిపారు.ఇంగ్లీష్ బోధనకు ఎంఎ ఇంగ్లీష్ బిఈడి పూర్తి చేసినవారు అర్హులని తెలిపారు.ఈ నెల12నుండి 14వరకు దరఖాస్తులను స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అందజేయాలన్నారు.

## గట్టుప్పల్‌లో ఆర్ఎంపిల ఆజమాయిషీపై అధికారుల మౌనం

-.ప్రజల్లో పెరుగుతున్న అనుమానాలు

-.వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడంలేదు..

-.అధికారులు మౌనం వీడలేకపోవడానికి ఏమైనా కారణాలున్నాయా...

-..ఏమైనా లాభాపేక్ష సంబంధాలు ఉన్నాయా...

గట్టుప్పల్,11జూన్,(ప్రభాతవార్త):



గట్టుప్పల్ మండలంలో అనర్హులైన ఆర్ఎంపి వైద్యులు నిర్భయంగా పద్ధతిలేని వైద్యం చేస్తుండటంపై ప్రజల్లో ఆగ్రహం పెరిగిపోతుంది. వీరివల్ల ఇప్పటికే కొన్ని విషాద సంఘటనలు నమోదు అవుతున్నా ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం స్పందించకపోవడం స్థానికులను తీవ్రంగా కలవరపెడుతోంది.మండలంలో ఇటీవల ప్రచారంలో ఉన్న ఓ వ్యంగ పదం పిట్టకింత బెల్లం–నాకింత బెల్లం స్థానిక పరిస్థితిని బహిరంగం చేస్తోంది.ఇది కొందరు అధికారులు ఆర్ఎంపిల వద్దనుంచి లాభాలు పొందుతూ ,వారిపై చర్యలు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగానే మూగబోయారని స్థానికులు భావిస్తున్నారు.వాస్తవానికి అర్హతలేని వ్యక్తులు వైద్యసేవలపేరుతో మానవ జీవితాలతో ఆటలాడటాన్ని మానుకోవాల్సిన బాధ్యత ఆరోగ్యశాఖ అధికారులదే.అయినా వారు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమేకాదు, ప్రజల జీవితాలకు ప్రమాదకరమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించకపోతే ప్రజలు చట్టపరమైన,ప్రజాస్వామ్యపరమైన మార్గాల్లో పోరాటం చేయాల్సిన అవసరం వస్తుందని స్థానిక సామాజిక కార్యకర్తలు హెచ్చరిస్తున్నారు.

## కస్తూరి శ్రీ చరణ్ జన్మదిన వేడుకలు



గట్టుప్పల్,11జూన్,(ప్రభాతవార్త):

ప్రముఖ విద్యావేత్త,కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ జన్మదిన వేడుకలు బుధవారం నల్లగొండలో అభిమానులు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం శ్రీచరణ్ సన్నిహితుడు టియుడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షుడు పోలగోని లక్ష్మీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టియుడబ్ల్యూజె 143 జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్‌గౌడ్, కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి,నల్లగొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పులిమామిడి మహేందర్ రెడ్డి హాజరయ్యారు.

శ్రీచరణ్ ప్రజా సేవలో ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ,పాఠశాలల ఆధునీకరణలో చేస్తున్న కృషిని వక్తలు ప్రశంసించారు. ఆయన నిరంతరం సేవా కార్యక్రమాల్లో తరిస్తూ ఉండాలని,ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని ఆకాంక్షించారు.ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి సల్వాది జానయ్య, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ప్రతినిధులు ముచ్చర్ల విజయ్,ముచ్చర్ల శ్రీనివాస్,జర్నలిస్టులు మహేశ్వరం ప్రసాద్,ఓడపల్లి మధు,నీలం మధు,చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో నిర్వాహకుడు పోలగోని లక్ష్మీకాంత్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపి, జ్ఞాపికను అందజేశారు.

## అమరవరం ప్రాథమిక పాఠశాలకు తృతీయ స్థానం




హుజూర్‌నగర్ రూరల్, జూన్ 11,(ప్రభాతవార్త):

మండలంలోని అమరవరం ప్రాథమిక పాఠశాల కు 2024–25 విద్యా సంవత్సరానికి గాను సిబ్బంది పనితీరు, విద్యార్థుల ప్రగతిని రూపొందించినందుకు గాను జిల్లాలో తృతీయ స్థానం లభించింది. బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో నిర్వహించిన బడిబాట రివ్యూ మీటింగ్ లో అమరవరం పీఎంశ్రీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తున్నారని,బోధన,బోధనేతర అంశాలు,వసతులు,క్రీడలపట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నారని కలెక్టర్ తేజస్ నందన్ లాల్‌పవర్ చెప్పారు.బడిబాట కార్యక్రమాన్ని కూడా చాలా సక్రమంగా నిర్వహిస్తున్నారన్నారు.ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శానం గోవర్ధన్ ను కలెక్టర్ మెమొంటో,సన్మాన పత్రములను అందించారు . కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, మండల విద్యాధికారి సైదా నాయక్ ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్,పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ్ కుమార్,పురుషోత్తమరావు,సోమశేఖర్, నాగరాజు,అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ వజ్రమ్మ పాల్గొన్నారు.

## రైతులకు సమాచారం ఇవ్వకుండా రెవెన్యూ సదస్సులు నిర్వహించరాదు




చండూరు,11జూన్,(ప్రభాతవార్త):

చండూరు మున్సిపాలిటీలో బుధవారం నిర్వహించే రెవెన్యూ సదస్సు ను ప్రజలకు,రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా,కనీసం డప్పు చాటింపు వేయకుండా అధికారులు నిర్వహిస్తున్నారని బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్ తెలిపారు.గుట్టు చప్పుడు కాకుండా చండూరు మున్సిపాలిటీ ఆవరణలో రెవెన్యూ సదస్సులను రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఆయా వార్డు లలో డప్పు చప్పుడు వేయించి నిర్వహించాలని ఆయన కోరారు.అలా చేయని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు.ఆయన వెంట రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు స్వామి ఉన్నారు.

## చింతపల్లి కెజీబీవీలో అడ్మిషన్లు ప్రారంభం ...ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభం

చింతపల్లి,11జూన్,(ప్రభాతవార్త):



చింతపల్లి మండల కేంద్రంలో కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాల,కళాశాల 2025–26 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు స్పెషల్ ఆఫీసర్ వాసవి తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ కెజీబివి పాఠశాలలో 6వ తరగతినుండి 10వ తరగతివరకు విద్యను అందిస్తుండగా,ఈ విద్యాసంవత్సరం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్స్,మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్(ఎంపిహెచ్‌డబ్ల్యూ) అడ్మిషన్లు ప్రారంభమైనట్లు,40సీట్లు ఉన్నాయని తెలిపారు.పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థినిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విద్యతో భవిష్యత్తు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.అడ్మిషన్‌లకొరకు 9441342635 కెజీబీవీ ఎస్ఓను సంప్రదించాలని కోరారు.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి జిల్లా కలెక్టర్ సన్మానం

నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త



ప్రదవ తరగతి పరీక్షఫలితాల లో 564 మార్కులతో నేరేడుచర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమస్థానంలో నిలిచిన దిర్శించర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థిని దామరచర్ల ప్రణవిని బుధవారంజిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ చేతులమీదుగా కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు, ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు విద్యార్థిని తండ్రి దామరచర్ల రవి కటికర్ల కొండలు తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం.



మఠంపల్లి. జూన్ 11 (ప్రభాతవార్త).

మండల కేంద్రంలోని తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలకు వివిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న 199091 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తల్లిదండ్రులు లేక అనాధలైన పేద విద్యార్థులు చదువుకునేందుకు ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు మా బ్యాచ్ విద్యార్థులు అందరం కలిసి ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేసి వారు చదువుకునేందుకు తమ వంతు సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాన్ ఫోర్ట్ హై స్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ వినోద్ కుమార్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. జూన్ 11 (ప్రభాతవార్త):



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.